# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




2 లో..

## ఆదిపరాశక్తి అవతరించిన

# వేళ..!



మేడారం, ప్రభాతవార్త : కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలను తీర్చే సమ్మక్క తల్లి ఆదిపరాశక్తి అవతరించెను. రెండు రోజులుగా ఎప్పుడా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. బుధవారం రోజున సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నలు గద్దెలకు చేరారు. సమ్మక్కను గురువారం రాత్రి తరలించుటకు చిలకలగుట్టకు పూజారులు చేరారు.



- పుడమి తల్లిపై పులకరించిన పున్నమి వెన్నెల
- వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క
- డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పులతో నడుమ గుట్ట నుండి గద్దెకు
- భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
- ప్రభుత్వం తరుపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి
- నేడు ముక్కోటి తల్లులకు భక్తులు మొక్కులు

## భూ సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో...



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న భూ సమస్యల సంపూర్ణ సమాచారంతోపాటు, భూ సమస్యల పరిష్కారానికి ధరణిలో చేయాల్సిన చేర్పులు, మార్పులు, చట్టాల సవరణ, మొదలగు వాటిపై ఇవ్వాల్సిన నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రోగులకు మెరుగైన

# వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అన్ని విభాగాల పరిశీలన... వైద్య సేవలపై ఆరా

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సిరిసిల్ల జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు.



2లో...

# ఆదిపరాశక్తి అవతరించిన వేళ..

మొదటి పేజి తురువాయి..

ఊరిలోని సమ్మక్క గుడికి అడేరాలు (దేవుని కండలు)లతో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు, ముత్తైదువులు నూతన వస్త్రాలను ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్ళారు. సమ్మక్కదేవత ఆగమనానికి ముందుగా దేవుని కుండలను గుడిలో ఉంచి దూప, దీప నైవేధ్యం చేశారు. ఆ తరువాత గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. దేవుని కుండలను ఊరేగింపుగా తీసుకుని వెళ్తున్న తరుణంలో పూజార్ల ఇండ్లలోని ముత్తైధువులు, ఆడబిడ్డలు, నీళ్ళారపోసి దీవెనలు అందుకున్నారు.

**చిలకలగుట్టకు వెళ్ళిన పోలీసు రోప్‌పార్టీ బలగాలు...** సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు రోప్ పార్టీ పోలీసులు, అభ్యుదయ సంఘం సభ్యులు తుడుందెబ్బ నాయకులు, పూజార్లు, గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత చిలకలగుట్టకు చేరారు. బందోబస్తు కోసం జిల్లా ఎసీపన ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలను మొహరించారు. హైమస్ లైట్ల నడుమ ప్రభుత్వం తరుపున అదికారికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మరికొందరు అదికారులు మంత్రి సీతక్క గుట్టకు చేరుకున్నారు. భారీ ఎత్తున బలగాలు మొహరించడంతో భక్తులు దగ్గరికి రాకుండా నిరోధించగలిగారు. గుట్ట నుండి సమ్మక్క కిందకు రావడానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న భక్తులంతా పొలాలో నుండి చిలకలగుట్టకు చేరేందుకు ప్రయత్నించారు. లక్షలాది మంది భక్తులు చిలకలగుట్టకు చేరుకుంటే దేవత ఆగమనానికి కష్టంగా మారుతుంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.

**వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క..** కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలు తీర్చే ఆదిపరాశక్తి అయిన సమ్మక్క తల్లి చిలకలగుట్టలో కొలువు దీని ఉంది. గురువారం రాత్రి అడవి నుండి ప్రభుత్వ లాంఛనాలతో గద్దెలకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క తల్లి రాకతో తనివితీరా మొక్కులను సమర్పించుకున్నారు. చిలకలగుట్ట నుండి మొదలుకొని గద్దెల వరకు కూడా రోడ్లన్ని భక్తులతో నిండిపోయాయి. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తజనుల రాకతో అతలా కుతలం అయిపోయింది

**నేడు ముక్కోటి భక్తులు తల్లులకు మొక్కులు...** సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలకు చేరిన మరుసటి రోజే శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన కోట్లాది మంది భక్తులు మొక్కులను సమర్పించుకుని తనివితీరా పూజలు చేస్తారు. వెళ్ళొస్తాం అమ్మ .. మమ్మల్ని దీవించవమ్మ .. చల్లంగా ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు గద్దెలకు చేరుకుంటామని మొక్కులు ఇచ్చి పిల్లా పాపలతో మూట ముళ్ళె సర్దుకొని శుక్రవారం సాయంత్రం గమ్యస్థానాలకు చేరుకుంటారు.

# గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ

**- జనగామ వనం నుంచి జన ప్రవేశం చేసిన సమ్మక్క**

**- గిరిజన సంప్రదాయాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి పూజారులు - సుమారు 3గంటల సమయం తీసుకొని అశేష భక్తుల మధ్య గద్దెలకు తరలింపు**

**- నేడు భక్తులకు దర్శనార్థం వనదేవతలు**

**- పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్‌ఠాకూర్, మేయర్ బంగి అనిల్ కుమార్**

**- ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో ఇద్దరు సిఐల భారీ బందోబస్తు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరి నది తీరాన గత 32 సంవత్సరాల నుంచి భక్తులకు దర్శనమిస్తూ కొంగుబంగారంలా ఉంటున్న సమ్మక్క సారలమ్మ జాతర పూర్తి స్థాయిలో గురువారం సాయంత్రం ప్రారంభం అయ్యింది. సింగరేణి కార్మికులు వేలాది సంఖ్యలో తరలి వచ్చే ఈ జాతర కోల్‌బెల్ట్ జాతరగా ప్రసిద్ధి చెందింది. గురువారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు దేవతలు భక్తుల సందర్శనార్థం దర్శనమిస్తారు. ఈ రెండు రోజులు గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణితోపాటు ఇతర కార్మిక కుటుంబాలు పిల్లాపాపలతో పవిత్ర గోదావరి నదిలో స్నానం చేసి, సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. జనగామ గ్రామం నుంచి మొదలైన ఊరేగింపు బ్రహ్మాండంగా గిరిజన సంప్రదాయాలు డోలువాయిద్యాలతో బయలు దేరింది. మేడారం నుంచి వచ్చిన ప్రత్యేక పూజారి శ్యాం నిష్టతో, అత్యంత భక్తి శ్రద్ధలతో ఉండి సమ్మక్క తల్లిని తీసుకు వచ్చారు. దారి పొడవునా వేలాది మంది భక్తులు కంకవనంతో వస్తున్న తల్లిని దర్శించుకోవడానికి పోటా పోటీగా కంకవనం స్వీకరించడానికి భారులు తీరారు. ఈ సందర్భంగా పూజారితోపాటు జనగామ జాతర కమిటీ సభ్యులు భక్తులను అదుపు చేశారు. దీంతోపాటు సాయుధ పోలీసులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కూడా బందోబస్తులో సహకరించారు. గోదావరి



ఒడ్డున ఉన్న ఈ క్షే త్రానికి ప్రసిద్ధి గాంఛిన గద్దెలపైకి తల్లి రావడంతో ప్రాంతమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా శివసత్తులు ఆట, పాట ప్రదర్శించారు. అనేక మంది భక్తులు నిలువెత్తు బంగారం తీసుకు వచ్చి తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. మొత్తం మీద జాతర ప్రశాంతంగా జరుగుతున్నట్లు వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, టూటౌన్ సిఐ ప్రసాద రావు తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా వందలాదిమంది పోలీసులతో గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తి వాతావరణంతో శాంతి యుతంగా జాతర కొనసాగుతుంది. కాగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీసమేతంగా వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతపల్లి ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్ కూడా అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. గోదావరిఖని ఎసిపి మడత రమేష్ నేతృత్వంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, టూటౌన్ సిఐ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

# భూ సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంప్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి కమిటీ సమావేశానికి అందించాల్సిన నివేదిక రూపకల్పనపై అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలపై ధరణి, ప్రజావాణి ద్వారా వస్తున్న దరఖాస్తులు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో అందుబాటులో ఉన్న మాడ్యూల్స్‌లో వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సిహెచ్.మధుసూదన్, హనుమ నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి, రామగుండం తహశీల్దార్‌లు, రెవెన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు.. రాజయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**- మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు.. కవి, రచయిత అయిన నల్లెల రాజయ్య ఈ నెల 15వ తేదిన గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు. ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సమాజానికి ఎన్నో సేవలు అందించిన రాజయ్య మృతి


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

తెలంగాణకు తీరని లోటని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. తన ఉపాధ్యాయ జీవితంలో వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ప్రజాఫ్రంట్ సమన్వయ కర్తగా రచయితల వేదిక సమన్వయ కర్తగా పనిచేసి, తన సాహిత్యం ద్వారా సమాజానికి రాజయ్య అందించిన సేవలను మావోయిస్టు నేత జగన్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కవులు, రచయితలతో ఐక్య కార్యచరణలో భాగంగా వరంగల్ రచయితల సంఘం ఏర్పాటు చేసి, దానికి కన్వీనర్‌గా ఆయన చేసిన సేవలు మహోన్నతమైనవన్నారు. తెలంగాణ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించే దిశగా శక్తివంతమైన ప్రభావాన్ని రాజయ్య నింపారన్నారు. వికలాంగులకు తమ అంగవైకల్యం సమస్యనుండి బయటపడేయడానికి వారిలో మనోధైర్యం నింపడానికి రాజయ్య ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపాడన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, మహిళ సమస్యలపై, సింగరేణి ఓపెన్ క్యాస్ట్‌లకు వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థుల సమస్యలపై పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో క్రీయశీలక పొరాటాలు చేసిన వ్యక్తి రాజయ్య అని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో వివరించారు. దోపిడి ప్రభుత్వాల విధానాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ అనేక పొరటాలకు న్యాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి నల్లెల రాజయ్య అని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఉద్యమకారుడిగా ప్రజలలో ఎంతో ప్రభావాన్ని మేల్కొలిపి ఉద్యమాలే ఊపిరిగా జీవించిన మహోన్నతమైన వ్యక్తి నల్లెల రాజయ్య మరణానికి చింతిస్తూ.. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆయన కుటుంబానికి, బంధుమిత్రులకు తన ప్రగాఢ సంతాపాన్ని లేఖలో తెలియజేసింది. అందరు రాజయ్య జీవితాన్ని ప్రేరణగా తీసుకుని ఆయన ఆశయాలను, ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకుపోవాలని, చివరిదాక కొనసాగించాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజి తురువాయి..



ఆసుపత్రికి వస్తున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రికి సాదారణ రోగులు, గర్భిణీలు రోజు ఎందరు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కొత్తగా స్టాఫ్ నర్సులు వచ్చినందున మెటర్నిటీ వార్డులో ఎక్కువ మంది సేవలు అందించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఔట్ పేషెంట్ రిసెప్షన్ కౌంటర్‌ను కార్పొరేట్ స్థాయిలో కనిపించేలా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం రోగులకు అందించే మందులు నిలువ చేసిన గదులను పరిశీలించారు. మందుల వివరాలు కంప్యూటర్‌లో పరిశీలించారు. మందులు అందించే కౌంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతం ఉన్న కౌంటర్ పక్కన మరోక కౌంటర్‌ను ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయలన్నారు. పార్మసీ గదిలో మరిన్ని సదుపాయాలు సమకూర్చాలని డాక్టర్లను ఆదేశించారు. అక్కడి నుంచి గర్భిణీలకు పరీక్షలు చేసే గదిని పరిశీలించి రోజు ఎందరికి సేవలు అందిస్తున్నారు...? ఎన్ని నెలలకు పరీక్షలు చేస్తారని కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. గర్భిణీ మహిళలు వెయిటింగ్ చేసేందుకు నూతనంగా 40 సీటింగ్ సామర్థ్యంతో నిర్మించిన హాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. టిఫ్ఫా స్కానింగ్‌లు ఎక్కువ చేయాలని అవసరమైతే కొత్తగా రేడియాలజిస్ట్‌ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బాలింతల వార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయా..లేదా..? అని పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో రక్త నిర్ధారణ పరీక్షల రిపోర్టులు జారీ చేసేందుకు నూతనంగా నిర్మించిన గదిని పరిశీలించారు. ఆ తరువాత చిన్న పిల్లల వార్డులను సందర్శించి వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎన్సీయూ వార్డును సందర్శించారు. మొత్తం ఎందరు డాక్టర్‌లు అందుబాటులో ఉన్నారు.. ఎంత మంది పిల్లలకు వైద్యం అందుతుందో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ సంతోష్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీదర్‌రావు, మున్సిపల్ ఈఈ ప్రసాద్, తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం రోజున సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఈ సందర్భంగా వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ఆ వన దేవతలకు మొక్కులు చెల్లించికోని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,రైతులు పాడిపంటలతో వర్థిల్లాలని ఆ అమ్మవార్లను వేడుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు,ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ సభ్యులు చొప్పరి శేఖర్,సాయిళ్ళ రాయమల్లు,బోద్దుల నారాయణ,తొంటి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాస్,దారబోయిన నర్సింగ్‌యాదవ్,అంతటి అన్నయ్యగౌడ్, ఈర్ల స్వామి,దామోదర్‌రావు,మండల లక్ష్మణ్,దుగ్యాల సంతోష్‌రావు,హన్మంతురెడ్డి,నర్సయ్య,బోట్ల వెంకటేష్,కొమ్మ పోచాలు,బండి స్వామి,గ్రామాల ప్రజలు,భక్తులు తదితరలు పాల్గొన్నారు.



## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**వెల్గటూర్,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.గురువారం వెల్గటూర్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రోజు ఎంతో కొంత వ్యాయామం తప్పని అవసరమని అన్నారు.కాగా ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి గ్రామానికి చెందిన దొరిశెట్టి వెంకటయ్య తన తల్లిదండ్రులైన దొరిశెట్టి పోచమ్మ,మల్లయ్య పేరున ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా,తన భార్య శంకరమ్మ,కుమారుడు సతీష్ జ్ఞాపకార్థం నిర్వహించారు.కాగా ఇందులో ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 90 జట్లు పాల్గొన్నారు.కాగా ఇందులో వెల్గటూర్‌కు చెందిన జివిఆర్ 11 జట్టు అత్యధిక ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలువగా,వారికి రూ.50 వేల నగదును దొరిశెట్టి వెంకటయ్య ప్రకటించారు.అదే విధంగా



ద్వితీయ స్థానంలో వెల్గటూర్ సాయి 11 జట్టు నిలువగా వారికి వెల్గటూర్‌కు చెందిన,ప్రముఖ వ్యాపారవేత్త గంద్ర విష్ణువర్ధన్‌రావు రూ.25 ప్రకటించారు.కాగా వాటికి సంబంధించిన నగదును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపొందిన జట్లకు అందజేశారు.కాగా క్రికెట్ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్మెన్‌గా కాంపెల్లి సాయి,బెస్ట్ బౌలర్‌గా వాజిమ్‌లు నిలువగా వారికి మెమోంటోలు ప్రశంసపత్రాలు అందజేశారు.

## సీనియర్ సిటిజెన్స్ సంక్షేమం కోసం కృషి

**- జిల్లా సంక్షేమ అధికారిణి వాణీశ్రీ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజెన్ల సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అన్నారు.గురువారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణిగా పదవి బాధ్యతలు స్వీకరించిన బి.వాణిశ్రీని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కలిసి స్వాగతిస్తూ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ నిరాదరణకు, వేదింపులకు గురవుతున్న సీనియర్ సిటిజెన్స్ టోల్‌ఫ్రీ నెంబర్ 14567కు ఫిర్యాదు చేయాలన్నారు. సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా సంక్షేమ అధికారిణి వాణిశ్రీకి తమ అసోసియేషన్ అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు.ఈ



కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీష్‌రాజ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరయినట్లు మాజీ వార్డు సభ్యులు బిజెపి నాయకులు లక్కిరెడ్డి రాజిరెడ్డి తెలిపారు. మంజూరయిన నిధులతో వార్డులోని వాల్మీకి బోయ సంఘం నుండి దుబ్బాక పోచమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణపు పనులు జరుగనున్నట్లు వివరించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో ఉపాధి హామి పథకం కింద నిధులు మంజూరయినట్లు పేర్కొన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన ఎంపీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు గడుపు పెంపు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్ ధరఖాస్తుల సమర్పణకు మార్చి 2వ తేది వరకు పొడిగించారని 6వ తరగతిలో ఖాళీగా ఉన్న 100 సీట్లకు,7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను ధరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించబడిందని,ప్రవేశ పరీక్ష,ఏప్రిల్ 7వ తేదిన ఉంటుందని ఆసక్తి ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు మీసేవా సెంటర్‌లో గాని ఆన్‌లైన్ సెంటర్‌లో గాని అప్లై చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేని రాజ్‌కుమార్ తెలిపారు.

# సెక్టోరల్ అధికారుల శిక్షణ ప్రారంభం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలు-2024ను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమీకృత భవనంలో గల సమావేశ మందిరంలో కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన సెక్టోరల్ అధికారులకు ఎన్నికల విధులు విదానాల గురించి శిక్షణ ప్రారంభమైంది. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశానుసారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కోరుట్ల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్,రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి పాల్గొని సెక్టర్ అధికారుల విధి విధానాలు చేయదలచినవి, చేయ కూడదని ఎన్నికల కమిషన నియమావళి అనుసరించి నడుచుకోవాలని తమకు కేటాయించిన సెక్టర్ పరిధిలో గల పోలింగ్ స్టేషన్‌లో పరిశీలించి కనీస వసతులు,వల్నారబిలిటీ మ్యాపింగ్,ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల,ఉన్నతాధికారులతో సమాచార లోపం లేకుండా సెక్టార్ మ్యాపింగ్‌తో పాటుగా రూటు రూట్ ప్లాన్ తదితర అంశాలతో పాటుగా సమగ్ర నివేదికను రెండు రోజుల్లో రిటర్నింగ్ అధికారులకు అందించాలని పేర్కొన్నారు.ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని,సెక్టార్ ఆఫీసర్ మాన్యువల్‌ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ చెరుకు జాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు జాన్ అనారోగ్యంతో బాధ పడుతూ ఉండగా వారిని పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం గ్రామానికి చెందిన పురిపాటి రాజేశ్వర రెడ్డి,గడ్డం లక్ష్మారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడగా వారిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట నాయకులు దావ సురేష్,ఏలేటి రాజిరెడ్డి,పురిపటి రాజిరెడ్డి, సత్తిరెడ్డి,చంద్రరెడ్డి,మల్లారెడ్డి,అంకం సతీష్,బొడ్డు దామో దర్, పడిగెల గంగారెడ్డి,గిద్దె శంకర్,లింగం,రాజేష్, పాల్గొన్నారు.

## శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలంలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో శివాజీ చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలల్లో శివాజీ ఉత్స వ కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. చత్రపతి శివాజీ నిర్వహణ కమిటీ సభ్యులు మాణిక్యం శ్రీనివాస్,బైరి కార్తీక్,భూదారపు మాధవ్, మంచాల శ్రీనివాస్,అంకం మహేంధర్, భోగ రాకేష్,రాజేం ధర్, రమేష్, మైపాల్, రమేష్, ఆంజనేయులు,ులు, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## జెడ్పి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియామకమైన వాణిశ్రీ గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ని జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పసిపాప గుండె చికిత్సకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చెలివేరి నరేష్ శరణ్య దంపతుల 4 నెలల చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా మిగితా మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా చిన్నారి పాప ఇంటికి వెళ్లి లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు.దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యే వరుసగా సహాయ కార్యక్రమం చూసి మండలం ప్రజలు ఆయనపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ నాయకులు నారాయణగౌడ్,మహిపాల్‌రెడ్డి,జీవన్‌రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి,ఎంపిటిసి సభ్యురాలు రాజేశ్వరి,జితేంధర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు నాయకులు,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నల్లగొండ లక్ష్మినరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండలం నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపారు.కళ్యాణానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కుటుంబ సమే తంగా పాల్గొన్నారు.అర్చకులు శ్రీనివాస్ చార్యులు,రజనీకాంత చార్యులు, మనోజ్‌కుమార్ చార్యులు,శ్రీనాథ చార్యులు,వేద పండితులచే కళ్యాణ మహోత్స వం జరిగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఈ కళ్యాణం మహోత్స వానికి ఆలయ చైర్మన్ సత్యనారా యణ రావు కుటుంబ సభ్యులు,ఆలయ ఈవో అనూష,కొడిమ్యాల ఎంపిడివో స్వరూప,ఆలయ కమిటీ సభ్యులు,మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఆలయ సిబ్బంది,భక్తులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సమ్మక్కను తీసుకొచ్చిన కొయ పూజారులు, భక్తులు

**- వనదేవతలను దర్శించుకున్న ఏసిపి కృష్ణ**

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కొలనూర్ గుట్టలలో 50 సంవత్సరాల క్రితం వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా జాతర పరిసర ప్రాంతాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఏసిపి గజ్జి కృష్ణ, తహశీల్దార్ వి. యాకన్న, ఎస్ఐ అశోక్ రెడ్డి బుధవారం భక్తుల కోలహాల మధ్య ఎర్రగుట్ట నుండి సారలమ్మను కోయ పూజరులు డప్పు చప్పుళ్ళతో గద్దెకు తీసుకొచ్చారు. గురువారం సాయంత్రం భక్తులు, ప్రజలు, నాయకుల కొలహాల మధ్య డప్పుచప్పుళ్ళ మధ్య అంగరంగ వైభంగా బయలుదేరి ధన గుట్ట నుండి కోయ



పూజారులు సమ్మక్కను గద్దెకు తీసుకొచ్చారు. గద్దెలపై సమ్మక్క సారలమ్మ వన దేవతలు కొలువు దీరారు. గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ ను ఏసిపి కృష్ణ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అంగరంగ వైభవంగా వనదేవతలను దర్శించుకుని ఎత్తుబంగారాలతో మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నలు దిక్కుల లైటింగ్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జి. అశోక్ రెడ్డి పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, నాయకులు గోపు నారాయణ రెడ్డి, బైరి రవి, ఢీల్లీ శంకర్, కర్ర సంజీవ రెడ్డి, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, గుండేటి మధు యాదవ్, చొప్పరి రాజయ్యా, రేగుల తిరుపతి, జాతర నిర్వహణ చైర్మన్ డేవిడ్, స్వామి రెడ్డి, వైస్ చైర్మన్ కొల్లూరి రామచంద్రం, కమిటి నిర్వాహకులు, నాయకులు కర్క మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్దెలపై కొలువు దీరిన గిరిజన దేవతలు

**- జనసంద్రమైన సమ్మక్క సారలమ్మ జాతర**
**- ముత్తారం మండలంలో పోటెత్తిన భక్తులు**
**- గద్దెలకు చేరిన సారలమ్మ, పైడిద్ద రాజు, గోవింద రాజు, జంపన్న, సమ్మక్క**
**- నిలువెత్తు బంగారాలతో బారులు తీరిన భక్తులు**

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలో నిర్వహిస్తున్న అతి పెద్ద గిరిజన జాతరకు జనం రాకతో సమ్మక్క సారలమ్మ జాతరలు కిక్కిరిసిపోయాయి. ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి మానేరు వద్ద నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో జాతర ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. బుధవారం రాత్రి సారలమ్మ, పైడిద్ద రాజు, గోవింద రాజు, జంపన్న గద్దెలకు చేరుకోగా, గురువారం సమ్మక్కను కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వనం నుంచి గద్దెలపైకి తీసుకు వచ్చారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి నిలువెత్తు బంగారాలతో బారులు తీరి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. మైదంబండ గ్రామంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ దంపతులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లిలో మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అంతేగాకుండా బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి కోమలత దంపతులు సమ్మక్క సారలమ్మలకు చీరె సారెలు కానుకలు ఆలయ కమిటీ నిర్వహకులకు అందజేశారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమంలో భాగంగా స్వామివారిని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గురువారం దర్శించుకొని ప్రత్యేక



పూజలు చేశారు. మాజీ ఎంపీతోపాటు మాజీ జడ్పి చైర్పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, నాయకులు లక్ష్మణ్, కొమ్ము రమేష్, బైరగోని రమేష్, దుమ్ము అంజయ్య, స్వామి తదితరులు వారితో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కీచక ఉపాధ్యాయుడు సస్పెండ్

**విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తన**
**సెల్‌ఫోన్‌లో అసభ్యకరమైన వీడియోలు విద్యార్థులకు చూపడం**
**ప్రధానోపాధ్యాయునికి విద్యార్థులు పిర్యాదు**
**విచారణ అనంతరం సస్పెండ్ చేసిన డిఇవో జగన్‌మోహన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు తన విధులు బాధ్యతలు మరిచి విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. ఇట్టి విషయాన్ని విద్యార్థులు ప్రధానోపాధ్యాయునికి పిర్యాదు చేయడంతో విచారణ చేసిన అనంతరం డిఈవో సదరు ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జనమంచి శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ బోధించే ఉపాధ్యాయుడు. గత కొద్ది సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. శ్రీనివాస్ అదే పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశాడు. అప్పటి నుండి విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడు. పాఠశాలలోని బంగ్లా పైకి తీసుకెళ్లి సెల్‌ఫోన్లో అశ్లీల వీడియోలు చూపెట్టడం అనేక రకాల విద్యార్థినులను వేదిస్తూ ఉండేవాడు. విద్యార్థినిలు ప్రధానోపాధ్యాయుడు కాబట్టి ఎవరికి చెప్పుకోలేక పోయారు. అనంతరం 2023 సెప్టెంబర్ 25న నూతన ప్రధానో పాధ్యాయుడిగా పిజిహెచ్ఎం శ్రీనివాస్ అనే ప్రధానోపాధ్యాయుడు జాయిన్ అయ్యాడు. మళ్లీ జనమంచి శ్రీనివాస్ పద్దతి మార్చుకోక అలాగనే విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో విద్యార్థినిలు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, జనమంచి శ్రీనివాస్‌ను పిలిపించుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి సంఘటన జరగవద్దని ఘాటుగా చెప్పాడు. అయినా జనమంచి శ్రీనివాస్ ప్రవర్తన మార్చుకోక విద్యార్థుల పట్ల అలాగే అసభ్యకరంగా ప్రవర్తించాడు. విద్యార్థులు మళ్లీ ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేయడంతో ప్రధానోపాధ్యాయులు డిఇవో జగన్మోహన్‌రెడ్డికి విషయం తెలిపాడు. డిఇవో జగన్మోహన్‌రెడ్డి స్కూల్లో విచారణ చేపట్టాలని ఏడి శివకృష్ణను ఆదేశించాడు. ఏడి శివకృష్ణ రాయికల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను విచారించగా నిజమేనా అని తేలింది. దీంతో డిఈవో జగన్మోహన్‌రెడ్డి ఈనెల 15న ఉపాధ్యాయుడు జనమంచి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశాడు. ఇట్టి సంఘటనపై డిఇవో జగన్మోహన్‌రెడ్డిని సంప్రదించగా ఇట్టి విషయం వాస్తవమేనని స్కూల్లో విచారణ చేపట్టి ఉపాధ్యాయుడు జనమంచి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశామని పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త



## పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి..

**-సుద్దాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**
**-ఎంపీటీసీ సభ్యురాలు కాశవేణి మమత**



**కోనరావుపేట,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలు మరింతా అభివృద్ధి సాధించాలంటే స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎంపీటీసీ సభ్యురాలు కాశవేణి మమత అన్నారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉమెన్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ యూకే వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైనా వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నప్పటికి, ప్రజల,దాతల భాగస్వామ్యం కూడా తోడైతే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. విద్యార్థులు సైతం మంచిగా చదువుకోని, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయిలో నిలుస్తారని అన్నారు. విద్యార్థులకు శుద్ధజలం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, నిర్వహకులు జమునరాణి, ప్రవీణ్‌కుమార్, నాయకులు కాశవేణి మహేష్‌యాదవ్,ఎరవెల్లి విజయ్, ఉప్పుల అంజయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు,డ్రైనేజ్ పనుల పరిశీలన



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో ఎస్సీ కాలనిలో సిసి రోడ్డు,డ్రైనేజ్ పనులను కాంగ్రెష్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కోంతం రాజు,కార్యదర్శి రామకృష్ణా, బ్లాక్ అధ్యక్షుడు పెరుమండ్ల సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు అర్మూర్ గంగాధర్, మాజీ సర్పంచ్ బొల్లె నర్సయ్య, రాజరెడ్డి, అనంతరెడ్డి, సత్యం, శ్రీనివాస్, శేఖర్,లక్ష్మినారాయణ,గులాం, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిక్షనరీలు అందజేత

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండలానికి చెందిన సంగి ఆనందం -కమలల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్‌పల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు,వాటర్ బాటిళ్లు అందజేశారు.ఒకటి రెండవ తరగతి పిల్లలకు వాటర్ బాటిళ్లు,మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ మాట్లాడుతూ అన్ని దానాలలో కల్ల విద్యాధానం గొప్పదని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందిస్తూ



చాలా మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో నైపుణ్యం ఉన్నా అధ్యాపకులు ఉన్నారని,మంచి నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని అన్నారు.ఎంతో మంది మేధావులు,రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విద్యను అభ్యసించాలని అన్నారు.విద్యార్థులకు డిక్షనరీలు,వాటర్ బాటిల్లు అందించిన దంపతులకు మాజీ సర్పంచ్ గంగాధర్,పాఠశాల ఉపాధ్యాయులు చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉదయశ్రీ, మధు సూదన్, పూర్ణచందర్,లచ్చయ్య, నాగేంధర్ సింగ్, ప్రభాకర్, గ్రామ ప్రజలు విచ్చేశారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామ శివారులో గల కొండపై కొలువై నిత్యం భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.ఈ మేరకు గ్రామంలో అర్చకుడి ఇంటి వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అలివేలు మంగ ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన సేవపై ఉంచి గంగపుత్రులు గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు.అనంతరం కొండపైకి తీసుకెళ్లి ఆలయం ఎదుట అందగా అలంకరించిన పూల పందిరిలో ఉంచి వేద వాయిద్యాల నడుమ ఆలయ అర్చకుడు పవన్ ఆధ్వర్యంలో వేద పండి తులు ఘనంగా కళ్యాణాన్ని నిర్వహించారు.కాగా ఇక్కడ జరిగిన ఈ కళ్యాణానికి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరేష్,కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలు,మట్టెలు,మంగళ సూత్రాలు, తలంబ్రాలను తీసుకువచ్చారు.కాగా కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణాన్ని తిలకించడానికి స్తంభంపెల్లి ప్రజలతో పాటుగా,చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకు



న్నారు.కాగా గొల్లపల్లి మండలంలోని చందోళి గ్రామానికి చెందిన చీటి శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జెడ్పి సిఈవో గౌతంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా నూతన జెడ్పి సిఈవోగా బాధ్యతలు స్వీకరించిన గౌతంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి బోయినపల్లి ఆనందరావు.ఆ తర్వాత వారితో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ అండ్ లోన్ నగదును వారి డిడివో అకౌంట్ ఖాతాల్లో కాకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లోనే జమ చేయాలని జగిత్యాల జిల్లా జెడ్పి సిఈవో గౌతంరెడ్డికి ప్రాతినిధ్యం చేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినపల్లి ఆనందరావు దీనికి వారు స్పందిస్తూ,తప్పకుండా ఉద్యోగ,ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.

## జగిత్యాల వార్త

# గాదేపల్లిలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి మండలం గాదెపల్లి గ్రామంలో 2 రోజుల నుండి నిర్వహిస్తున్న బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా గురువారం భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ అమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# గద్దెకు చేరిన సమ్మక్క

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి శివారులో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం సమ్మక్క గద్దెకు చేరుకుంది.మంగళ వాయిద్యాలతో సమ్మక్క గద్దెపైకి చేరుకోగా భక్తులు వనదేవతలైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు.అలాగే కొందరు భక్తులు తమ బరువుకు సమానంగా బెల్లాన్ని తూకం వేసి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

# రోడ్ల విస్తరణకు కృషి

**ఆరు నెలల్లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తాం**

**యావర్‌రోడ్డు,బైపాస్ రోడ్డుకు ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులు**

**ఎల్‌ఎల్ గార్డెన్ గుట్ట రాజేశ్వర స్వామి లింకు రోడ్డు నిర్మాణ పనుల విస్తరణ చేపడుతాం**

**బైపాస్ రోడ్డు విస్తరణకు రూ.14 కోట్ల నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు**

**రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.ఎల్‌ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డు 60 ఫీట్లరోడ్డు విస్తరణ కోసం గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. జగిత్యాల పట్టణంలోని ఎల్‌ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డుకు కలిపే లింకు రోడ్డు నిర్మాణ పనుల కోసం మున్సిపల్ అధికారులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఎల్‌ఎల్ గార్డెన్ సమీపంలోని రోడ్డును పరిశీలించారు.జగిత్యాల పట్టణంలోని మాస్టర్ ప్లాన్‌లో ఆమోదించిన ఎల్‌ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామికి వెళ్లే 60 ఫీట్ల రోడ్డు వెడల్పు సంబంధించిన అంశాలపై స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమీక్ష చేశారు.ఎల్‌ఎల్ గార్డెన్ సమీపంలో రోడ్డు విస్తరణలో ఏ మేరకు స్థల సేకరణ అవసరమవుతుందని అంశాన్ని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న వారి సంవత్సర అంగీకారంతోనైన పరిహారం చెల్లింపుతో నైనా విస్తరణ పనులుచే పడతాం అని అన్నారు.అంతర్గాం నుండి వచ్చే వాహనాలను మల్లించేందుకు ఎల్‌ఎల్ గార్డెన్ మీదుగా స్వామి గుట్ట రోడ్డు కలిపేందుకు గతంలోనే మాస్టర్‌ప్లాన్ రూపొందించుకోవడం జరిగింది.ఎల్‌ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వరస్వామి లింక్ రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు.లింక్ రోడ్డు నిర్మాణ పనులకు సుమారు 10 కోట్లు అవసరమవుతాయని ఈ రోడ్డును ఆర్ అండ్ బికి బదిలీ చేస్తే రోడ్డు నిర్మాణ భారం మున్సిపల్‌పై తగ్గుతుందన్నారు.యావర్ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టామని కరీంనగర్ రోడ్డునుండి గొల్లపల్లి రోడ్డు వరకు ఇరువైపులా డబుల్ రోడ్డు నిర్మించామన్నారు.గొల్లపల్లి రోడ్డు నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు ధర్మపురి రోడ్డులో సింగిల్ రోడ్డు ఉందని,బైపాస్ రోడ్డు అబివృద్ధి కోసం సెంట్రల్ రోడ్డు ఇన్ఫాస్ట్రక్చర్ ఫండ్ కింద కేంద్రం రూ.14 కోట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు సిఎం రేవంత్‌రెడ్డి ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు.జగిత్యాల భవిష్యత్తు అవసరాల దృశ్య యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకమని కాంగ్రెస్ ప్రభుత్వం యావర్ రోడ్డు విస్తరణ చేసేందుకు ధృడ సంకల్పంతో ఉందన్నారు.యావర్ రోడ్డు విస్తరణకు నిధులు అవసరమని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు.మాస్టర్ ప్లాన్‌లో ఆమోదం పొందిన యావర్‌రోడ్డు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి పరిహారం చెల్లించడం ద్వారా పరస్పర అంగీకార ఒప్పందంతో విస్తరణ పనులు చేపడుతామన్నారు. జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు నుండి ధర్మపురి రోడ్డు రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా డబుల్ రోడ్డు పనులతో పాటు,యావర్‌రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# విజయ సంకల్ప యాత్ర ఆంతర్యం ఏమిటో బండి చెప్పాలి

**- దేశాన్ని అధోగతి పాలు చేసింది కాంగ్రెస్ - బిజెపి లే**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ డిమాండ్**



మల్యాల, ప్రభాత వార్త:

బిజెపి చేస్తున్న విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారో దాని అర్థం ఏమిటో దాని ఆంతర్యం ఏమిటో ప్రజలకు చెప్పాలని, అది చెప్పి ఎంపి బండి సంజయ్ యాత్ర పెట్టాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మల్యాల మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... కాళేశ్వరంకు జాతీయ హోదా ఇచ్చినందుకా...? కొండగట్టుకు నిధులు తెచ్చినందుకా...?? లేక ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రైతులు, దళితులు, మహిళ సంక్షేమానికి ప్రత్యేకంగా లబ్ధి చేకూర్చినందుకా...?? విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారో తెలపాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో నీళ్ళందక పంటలు ఎండి రైతులు రోడ్డున పడుతుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, రైతుబంధు సాయం రెట్టింపు, రుణమాఫీ చేస్తామని ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నెలకు రెండుసార్లు ఢిల్లీకి వెళ్లడం, ఎమ్మెల్యేలు హైదరాబాద్ లో ఉండడం ప్రజలు వీరిని ఇందుకోసమే గెలిపించినట్లా...??? ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు రావడంతో 17 స్థానాలు గెలిస్తేనే కేంద్రంలో అధికారంలో వస్తేనే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు ను అమలు చేస్తామని సిఎం మాట్లాడడం ప్రజలను వంచించడమేనని, 17 సీట్లు రావు, 6 గ్యారంటీలు అమలు కావు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ హయంలో ఇచ్చిన నోటిఫికేషన్ ఉద్యోగాలకే నియామక ఉత్తర్వులు ఇస్తూ ఉద్యోగాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ నిలబెట్టాలని, రుణమాఫీతో పాటు రైతుబంధు డబ్బులు ఖాతాలో వేయాలని, హామీలు నెరవేర్చకుంటే ప్రజలు పక్షాన పోరాడుతుమన్నారు. 5 ఏళ్ళలో ఐదు పైసలు తేని బండి సంజయ్ మళ్ళీ ఎన్నికలు రావడంతో ప్రజలను నమ్మించే పనిలో ఉన్నారని, మాజీ ఎంపి వినోద్ కుమార్ హయంలోనే కరీంనగర్ స్మార్ట్ సిటితో పాటు ఎన్నో జాతీయ రహదారులు మంజూరుతో పాటు అభివృద్ధి జరిగిందన్నారు. గొప్పలు చెప్పే బిజెపి నాయకులు మేడారం సమ్మక్క జాతరకు జాతీయ పండుగగా గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఆర్టిస్టుల డ్రామాలు ఆడుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో పొత్తు అంటూ బిజెపి, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా ప్రజల దృష్టి మళ్ళించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశాన్ని అదోకటి పాలు చేసింది కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలేనని, బిఆర్ఎస్ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకోదని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అభివృద్ధి చెందాలన్నారు. బిఆర్ఎస్ ఎంపిలు ఉంటేనే కేంద్రం నుండి నిధులు కొట్లాడి తెచ్చి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్లు సాగర రావు, మధుసూదన్ రావు, పార్టీ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మాజీ సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి, రవి వర్మ, మల్లారెడ్డి, నాయకులు పోతరాజు శ్రీనివాస్, ఆసం శివ, మల్యాల దేవయ్య, సల్మాన్, గాజుల రాములు, కో ఆప్షన్ సభ్యులు అజార్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అమ్మవార్లను దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

జనగామ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనదేవతల జాతరను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతలకు మొక్కుకొని దర్శనార్థం వచ్చే భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలను ప్రసాదించాలని, వారి పిల్లా పాపల్ని చల్లంగా చూడాలని వనదేవతలను మొక్కుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభ మేళాలాగా జరిగే వనదేవతల జాతర నిజంగాచాలా ఆధ్యాత్మికమైన జాతర అని, సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాట ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని, సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, సంబంధిత అధికారులకు, కమిటీ వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తంచేస్తున్నానని, భక్తులకు ఏవైనా ఆటంకాలు కలిగితే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజలను సల్లంగా చూడు తల్లి

**-వనదేవతలకు పూజలు, నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రజలను వనదేవతలు చల్లంగా చూడాలని, ప్రత్యేక పూజలు చేపట్టి, నిలువెత్తు బంగారాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమర్పించారు. గురువారం మండల పరిధిలోని కొండపలకల, లింగాపూర్, దేవంపల్లి, వేగురుపల్లి, నీరుకుల్ల గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవంగా కొనసాగింది. కోయపూజారులు పూజారులు ప్రత్యేక పూజలు చేపట్టి, డప్పు చప్పుళ్లతో భక్తులు జనసమూహం మధ్య సమ్మక్కను గద్దెపై చేర్చారు. వేగురుపలి, నీరుకుళ్ల కొండపలకల గ్రామాలలో సమ్మక్క సారలమ్మను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాతర కమిటీ నిర్వాహ కులకు ఎమ్మెల్యే సూచించారు. ఆధ్వర్యంలో త్రాగునీరు వైద్యశిభిరం, విద్యుత్ దీపాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. సమ్మక్క సారల మ్మ దేవతలను దర్శించుకునేందుకు చుట్టుపక్కల మండలాలో పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాతర వద్ద జనసమూహంతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, వేగురుపల్లి ఆలయ కమిటీ చైర్మన్ చర్లపల్లి నరసయ్యగౌడ్, పోలసాని దేవేందర్‌రావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాని కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మానకొండూర్ మండల అధ్య క్షుడు రవీంద్రచారి, జిల్లా నాయకులు గసిగంటి సంపత్, మర్రి ఓదెలు యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, దూలం దేవేంద్ర, నల్గొండ తిరుపతిగౌడ్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, వీరస్వామి, కనకయ్య, ఆయా గ్రామల ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యగిరింద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**-- హజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**-- రాబోయే కాలంలో దేవాలయం అభివృద్ధికి పాటుపడుతాం**

**-- తాగునీరు సమస్య తీర్చి ప్యూటిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు**



శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి గురువారం ఉత్సవంలో భాగంగా గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హజరైన్నారు. ఈ సందర్భంగా పూజారులు ఘనంగా సత్కరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.... కొత్తగట్టు గుట్టపై వందల ఏళ్ళ క్రితం శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి వెలిశాడని, మహిమ గల మత్స్యగిరీంద్ర స్వామి కొలిచిన వారికి కోరికలు తీర్చే దేవుడని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలను అభివృద్ధి నిర్మిస్తామని, తాగు నీరు సమస్యలను 45 వాటర్ ను అందిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ మండల కేంద్రంలోని కేశవపట్నం, ఆముదాలపల్లి సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని ఎత్తు బంగారం తల్లులకు మొక్కులు అప్పజెప్పి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నల్ల శ్రీవాణి, దేవాలయం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, మండల బిజెపి సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిజాముద్దీన్, ఎస్సి సెల్ అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు బండారి తిరుపతి, సదానందం, సంతోష్, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె(ఐజెయు) మీడియా డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె) మీడియా డైరీ 2024ని గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో పొందు పరిచిన సమాచారం జర్నలిస్టులకే కాకుండా ప్రభుత్వ అధికారులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉందని అంటూ టియుడబ్ల్యూజెను అభినందించారు. మీడియాతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. నా రాజకీయ ఎదుగుదలలో మీడియా పాత్ర గణనీయంగా ఉందని అన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు దాసరి దేవేందర్, జిల్లా కార్యదర్శి ముత్యం, కోశాధికారి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు తడక శ్రీనివాస్, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఫౌండర్ రేగుల దేవేందర్, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్, సంయుక్తకార్యదర్శి తుపుకారి శ్రీనివాస్, సూర్య కిరణ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కొత్తహరి, జిల్లా కమిటీ సభ్యులు గంగుల రవికుమార్, శ్రీరాముల శ్రీధర్, మంగళగిరి శ్రీనివాస్, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ దూలం సంపత్, కోశాధికారి మదిరాల నరేష్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, గుడిసె కిషన్, ఉల్లందుల మల్లేశం, మద్దిరాల నరేష్, హబీబ్ పాషా, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, దేవారెడ్డి, అంజన్న, సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో నూకపల్లి మోడల్ స్కూల్ లో గురువారం టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై లీడ్ ఇండియా ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా విధ్యాధికారి జగన్‌మోహన్ రెడ్డి హజరై పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడి జయించాలని, సమయపాలన పాటించి ఉన్నత ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలు పండుగ లాంటివని పరీక్షలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో వెళ్ళాలని, త దేవి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇస్రో ను సందర్శించిన వాగేశ్వరీ విద్యార్థులు



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లో గల ఇస్రో కేంద్రాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డిప్లొమా సివిల్,మెకనికల్ ఇంజనీరింగ్ ద్వితీయ,తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొని పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి,అంతరిక్ష వాహక నౌకల గురించి,రిమోట్‌సెన్సింగ్ డేటాను ఏవిధంగా అంతరిక్షం నుంచి ఎలా పొందుతున్నారో అక్కడి అధికారులను అడిగితెలుసుకున్నారు.కళాశాల ప్రధానకార్యదర్శి జి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సందర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.విద్యార్థులు పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రాక్టికల్ విషయాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సంయక్తకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,వి.వినోద్,సిహెచ్ ప్రకాశ్‌రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కె.రాజేష్,డి.విజయ్‌కుమార్,ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు,

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్ర అభివృద్ధి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 80లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బిజెపి పార్టీ వేములవాడ నియోజక వర్గ కన్వీనర్ మార్త సత్తయ్యలు తెలిపారు. గురువారం వారు చందుర్తిలో మాట్లాడారు. సిసి రోడ్లు, సిసి డ్రైన్, చందుర్తి గ్రామ మాల, మాదిగ సంఘానికి 10లక్షల రూపాయలు, శివాజీ విగ్రహ గద్దె వద్ద హైమాస్ట్ లైట్, బాలవేణి శ్రీనివాస్ ఇంటి నుంచి మర్రి లక్ష్మి రాజం పొలం ఒర్రె వరకు సైడ్ డ్రైయిన్




కోసం 27లక్షలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నియోజక వర్గ కన్వీనర్ మార్త సత్తయ్యలు మాట్లాడుతూ అతి పెద్ద మొత్తంలో చందుర్తి మండల కేంద్రానికి దాదాపు 80లక్షలు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు కావడం అభినందనీయమని అన్నారు. నిధులు మంజూరు చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధుల మంజూరుకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి చిరం తిరుపతి, నాయకులు లక్కర్స్ శశి కుమార్, సురేష్, మేడిశెట్టి శ్రీహరి, లింగాల వెంకటేష్, సిరికొండ తిరుపతి, సిరికొండ లవన్ పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం ఇద్దరికీ గాయాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం ఎన్గల్-బండపల్లి గ్రామాల మధ్య గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారును తప్పించబోయి ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొనడంతో బైక్‌పై ఉన్న అభిషేక్, నీలోఫర్ అనే ఇద్దరికీ గాయాలు య్యాయి. వైద్య మిషన్ శాఖలో పని చేస్తున్న ఇద్దరు బండపల్లిలో కార్మికులకు వైద్యం చేసి, వేములవాడకు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా, ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి చెట్టుకు ఢీకొని కింద పడిపోవడంతో గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను స్థానిక వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమంలో భాగంగా స్వామివారిని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీతోపాటు మాజీ జడ్పి చైర్పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, నాయకులు లక్ష్మణ్, కొమ్ము రమేష్, బైరగోని రమేష్, దుమ్ము అంజయ్య, స్వామి తదితరులు వారితో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వనదేవతలను దర్శించుకున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈయన వెంట సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజంకర్ రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, జక్కుల నాగరాజు, కట్ట రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## మేడర గిరిజన జాతరకు విద్యా సంస్థలకు సెలువులు ప్రకటించాలి

### విద్యార్థి సంఘం నాయకుడు కంచర్ల రవిగౌడ్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

తెలంగాణ కుంభమేళం మేడరం జాతరకు ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలువులు ప్రకటించాలని బిఆర్ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో రవి మాట్లాడుతూ తెలంగాణ అతి పెద్ద కుంభమేళగా జరిగే సమక్క సారక్క మేడరం జాతరంకు ప్రభుత్వం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు విద్యా సంస్థలు సెలువులు ప్రకటించాలని అన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అతి పెద్ద జాతర అని కుటుంబాలు వెళ్లడం జరుగుతుందని విద్యార్థులకు సెలువులు ప్రకటించడం వలన వెళ్లడానికి వీలుంటుందని అన్నారు. గిరిజనుల పట్ల గిరిజనుల జాతర పట్ల ఎంత ప్రేమ వున్నదో చెప్పకనే చెప్పడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ , కొలనురి కరుణాకర్, ధనుష్, జగన్, నవీన్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కురావుపేట రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే ఆది



**చందుర్తి, ప్రభాతవార్త.**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా బుధవారం చందుర్తి-మోత్కురావుపేట మధ్య అటవీ ప్రాంతంలోని రోడ్డుకు తాత్కలిక మరమ్మత్తులు చేపట్టగా, ఈ రోడ్డును గురువారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ రోడ్డు ద్వారా వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా జెసిబి ద్వారా రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే ఈ రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా రోడ్డును వేయించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మోత్కురావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దోస్తు కుటుంబానికి ఆర్థిక సహాయం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



చిన్న నాటి మిత్రుడు ఇటీవల గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబానికి అండగా దోస్తులు నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... మున్సిపల్ పరిధిలోని పాత జెండాకు చెందిన నగునూరి చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి చెందగా, మృతుని కూతుళ్లను, భార్యను ఓదార్చి, వారి కుటుంబానికి పదో తరగతి విద్యార్థులు కలిసి జమ చేసిన నగదు డబ్బులు వారి కుటుంబానికి 60వేల రూపాయలను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి, బాండ్ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మిత్ర బృందం లింగమూర్తి, బిక్షపతి, రమేష్, సంతోష్, యుగంధర్, శ్రీధర్, సుధాకర్, సంపత్, అలీ, అశోక్, సంతోష్ తదితరులున్నారు.









# జనజాతర మేడారం

## భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్న లక్షలాది మంది భక్తులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద గిరిజన మహాకుంభమేళాగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ వనదేవతలు అభయారణ్యం నుండి జనారణ్యంలోకి విచ్చేసి, గురువారం గద్దెలపై ఆసినులు కావడంతో లక్షలాదిగా తరలివస్తున్న భక్తజనం తెలంగాణ రాష్ట్రంతో పాటు.. పొరుగు రాష్ట్రాల నుండి దారులన్ని మేడారం వైపుగా సాగిపోతున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో లక్షలాది మంది భక్తులు తెలంగాణలో వారి వారి ప్రాంతాలలో కొనసాగుతున్న మినీ మేడారం జాతరలు అక్కడ ఉండగానే.. మొక్కులు చెల్లించుకునే ఇంటిల్లిపాది గ్రామాలు, పట్టణాల నుండి మేడారానికి బయలుదేరి ఇప్పటికే మూడు రోజులు గడిచిపోయాయి. తల్లి బిడ్డలు శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మలు ముగ్గురమ్మల మూలపుటమ్మ, ఆదిపరాశక్తి, శ్రీ దుర్గామాత ప్రతిరూపం కావడంతో అక్కడ మేడారంలో గుళ్లు గోపురాలు లేకుండానే గద్దెలపైకి కుంకుమబరని, కంకబొంగులో పసుపు, కుంకుమలతో వచ్చిన సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై ఆసినులు కావడంతో అంబరాన్నంటే సంబరాలతో మేడారంలో వనదేవతల మొక్కులు ఆకాశాన్నంటాయి. వనదేవతల గద్దెల ప్రాంగణం శివసత్తుల పునకాలతో మారుమ్రోగిపోతున్నది. అసలుసిసలైన మేడారం జాతర అమ్మవార్ల దర్శనం, మొక్కులు గురువారం సాయంత్రం 4గంటల నుండి శనివారం సాయంత్రం 4గంటల వరకు అమ్మవార్ల దర్శనం కనివిని ఎరుగని రీతిలో కొనసాగుతూ ఉంటుంది. ఒకరోజు ముందుగానే జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలకు చేరుకున్నారు. వనదేవతలు అందుకుంటున్న పసుపు, కుంకుమ తమలాపాకులు, పోకవక్కలు, బంగారం (బెల్లం), కోడిపుంజులు, కొబ్బరికాయలు, మేకపోతులు అమ్మవారికి లక్షల సంఖ్యలో భక్తులు చెల్లించుకుంటున్నారు. ఎక్కడ చూసిన మేడారం పరిసరాలు పసుపు, కుంకుమల దుమ్ములతో విరాజిల్లుతున్నాయి. పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఇండోమెంట్, ఫారెస్టు, ఎక్సైజ్ శాఖలతో పాటు అదనపు పోలీస్ బలగాలు వారు పడుతున్న శ్రమ అంతా ఇంత కాదు.. మేడారం జాతర అంటేనే ఇంత.. ఏ కష్టసుఖాలను లెక్కచేయరు. అంత అమ్మవార్ల భక్తి పరవశంలో భక్తులు మునిగితేలుతున్నారు.

























జనజాతర సందోహం

వార్త

















# జనజాతర మేడారం

## భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్న లక్షలాది మంది భక్తులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద గిరిజన మహాకుంభమేళాగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ వనదేవతలు అభయారణ్యం నుండి జనారణ్యంలోకి విచ్చేసి, గురువారం గద్దెలపై ఆసినులు కావడంతో లక్షలాదిగా తరలివస్తున్న భక్తజనం తెలంగాణ రాష్ట్రంతో పాటు.. పొరుగు రాష్ట్రాల నుండి దారులన్ని మేడారం వైపుగా సాగిపోతున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో లక్షలాది మంది భక్తులు తెలంగాణలో వారి వారి ప్రాంతాలలో కొనసాగుతున్న మినీ మేడారం జాతరలు అక్కడ ఉండగానే.. మొక్కులు చెల్లించుకునే ఇంటిల్లిపాది గ్రామాలు, పట్టణాల నుండి మేడారానికి బయలుదేరి ఇప్పటికే మూడు రోజులు గడిచిపోయాయి. తల్లి బిడ్డలు శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మలు ముగ్గురమ్మల మూలపుటమ్మ, ఆదిపరాశక్తి, శ్రీ దుర్గామాత ప్రతిరూపం కావడంతో అక్కడ మేడారంలో గుళ్లు గోపురాలు లేకుండానే గద్దెలపైకి కుంకుమబరని, కంకబొంగులో పసుపు, కుంకుమలతో వచ్చిన సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై ఆసినులు కావడంతో అంబరాన్నంటే సంబరాలతో మేడారంలో వనదేవతల మొక్కులు ఆకాశాన్నంటాయి. వనదేవతల గద్దెల ప్రాంగణం శివసత్తుల పునకాలతో మారుమ్రోగిపోతున్నది. అసలుసిసలైన మేడారం జాతర అమ్మవార్ల దర్శనం, మొక్కులు గురువారం సాయంత్రం 4గంటల నుండి శనివారం సాయంత్రం 4గంటల వరకు అమ్మవార్ల దర్శనం కనివిని ఎరుగని రీతిలో కొనసాగుతూ ఉంటుంది. ఒకరోజు ముందుగానే జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలకు చేరుకున్నారు. వనదేవతలు అందుకుంటున్న పసుపు, కుంకుమ తమలాపాకులు, పోకవక్కలు, బంగారం (బెల్లం), కోడిపుంజులు, కొబ్బరికాయలు, మేకపోతులు అమ్మవారికి లక్షల సంఖ్యలో భక్తులు చెల్లించుకుంటున్నారు. ఎక్కడ చూసిన మేడారం పరిసరాలు పసుపు, కుంకుమల దుమ్ములతో విరాజిల్లుతున్నాయి. పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఇండోమెంట్, ఫారెస్టు, ఎక్సైజ్ శాఖలతో పాటు అదనపు పోలీస్ బలగాలు వారు పడుతున్న శ్రమ అంతా ఇంత కాదు.. మేడారం జాతర అంటేనే ఇంత.. ఏ కష్టసుఖాలను లెక్కచేయరు. అంత అమ్మవార్ల భక్తి పరవశంలో భక్తులు మునిగితేలుతున్నారు.









## జనజాతర సందోహం











## టియుడబ్ల్యూజె(ఐజెయు) మీడియా డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, ప్రభాతవార్త.**

ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె) మీడియా డైరీ 2024ని గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో పొందు పరిచిన సమాచారం జర్నలిస్టులకే కాకుండా ప్రభుత్వ అధికారులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉందని అంటూ టియుడబ్ల్యూజెను అభినందించారు. మీడియాతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. నా రాజకీయ ఎదుగుదలలో మీడియా పాత్ర గణనీయంగా ఉందని అన్నారు. ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత మీడియాపై ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు దాసరి దేవేందర్, జిల్లా కార్యదర్శి ముత్యం, కోశాధికారి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు తడక శ్రీనివాస్, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఫౌండర్ రేగుల దేవేందర్, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్, సంయుక్తకార్యదర్శి తుపుకారి శ్రీనివాస్, సూర్య కిరణ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కొత్తహరి, జిల్లా కమిటీ సభ్యులు గంగుల రవికుమార్, శ్రీరాముల శ్రీధర్, మంగళగిరి శ్రీనివాస్, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ దూలం సంపత్, కోశాధికారి మదిరాల నరేష్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, గుడిసె కిషన్, ఉల్లందుల మల్లేశం, మద్దిరాల నరేష్, హబీబ్ పాషా, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, దేవారెడ్డి, అంజన్న, సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త.**

సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో సంతు సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సంత్ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని అన్నారు. గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజనులు సంత్ సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. బ్రిటీష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తనవంతు పాత్ర పోషించారని అన్నారు. గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తని అన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని స్వీకరించి, వారి అడుగు జాడల్లో ముందుకు నడవాలని పేర్కొన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.



## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు పాల్గొని సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల జడ్పిటిసి మంజూల శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మించిన కమాన్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు మంజూల లింగారెడ్డిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సమ్మక్క సారలమ్మల జాతర శుభాకాంక్షలు తెలిపారు. వనదేవతల చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులు అప్రజాస్వామికం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఫిబ్రవరి 20న సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్ట్ అంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాడని, ఈ నరాంతక దాడిని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరి తెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యానేరం కింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కాల్పుల సంఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సుల ప్రకారం రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికి కనీస మద్దతు ధర, ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించాలని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను, మేధావులను కోరారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి రైతుల ద్వారా తగిన మూల్యాంకనం తప్పదని హెచ్చరించారు.

## దోస్తు కుటుంబానికి ఆర్థిక సహాయం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

చిన్న నాటి మిత్రుడు ఇటీవల గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబానికి అండగా దోస్తులు నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... మున్సిపల్ పరిధిలోని పాత జెండాకు చెందిన నగునూరి చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి చెందగా, మృతుని కూతుళ్లను, భార్యను ఓదార్చి, వారి కుటుంబానికి పదో తరగతి విద్యార్థులు కలిసి జమ చేసిన నగదు డబ్బులు వారి కుటుంబానికి 60వేల రూపాయలను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి, బాండ్ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం లింగమూర్తి, బిక్షపతి, రమేష్, సంతోష్, యుగంధర్, శ్రీధర్, సుధాకర్, సంపత్, అలీ, అశోక్, సంతోష్ తదితరులున్నారు.

# హుజూరాబాద్ వార్త



## బిసి గురుకుల ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్‌కు కేయూ డాక్టరేట్

**కమలాపూర్, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ అంబట్‌పల్లి గ్రామానికి చెందిన తాడూరి రవీందర్ డాక్టరేట్ పట్టా పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకుడు అయిన తాడూరి రవీందర్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా సైదాపూర్ లోని బిసి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన సుప్రసిద్ధ కథా రచయిత కెవి నరేందర్ పైన " కెవి నరేందర్ రచనలు – పరిశీలన " అనే అంశంపై సమర్పించిన పరిశో ధనా త్మక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్. నరసింహా చారి తెలిపారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, మిత్రులు, కమలాపూర్ కు చెందిన పలువురు నాయకులు, పాఠశాల సిబ్బంది ఆయనను అభినందించారు.

## వీణవంకలో సమ్మక్కకు నిలువెత్తు బంగారం సమర్పించుకొన్న ఎమ్మెల్యే కౌశిక్



**వీణవంక, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండల కేంద్రంలో గురువారం సమ్మక్క సార లమ్మ కు కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తల సమక్షంలో నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించకున్నారు.

## గద్దెలపై కొలువు దీరిన వన దేవతలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సమ్మక్క – సారలమ్మ నామస్మరణతో జమ్మికుంట పట్టణ, మండల పరిధిలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాలన్ని మారుమ్రోగాయి. జాతరకు వెళ్ళేదారుల అన్ని జనాలతో నిండిపోయాయి. జాతరలో అతిముఖ్యమైన ఘట్టం గురువారం సాయంత్రం ఆవిష్కృతమైంది. వేలాది మంది భక్తుల పారవశ్యం, డప్పుచప్పుళ్ళ మధ్యలో యువకుల నృత్యాలు, కోయదొరలు, శివసత్తుల పూనకాలు, పోలీస్ బందోబస్తు మధ్య బుధవారం సారలమ్మ ను, గురువారం కోయ పూజారులు వన దేవత సమ్మక్కను గద్దెల పైకి చేర్చారు. దీంతో సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు జనాలు బారులు తీరారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సమ్మక్క సారలమ్మ తల్లులను గద్దెలపై దర్శించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జాతర ప్రదేశాలన్ని జన సంద్రోహంగా మారనున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా జాతర కమిటి సభ్యులు తగు ఏర్పాట్లను చేపట్టారు.

# పెద్దపల్లి వార్త

## రాజకీయాలకు అతీతంగా మహానగరంగా తీర్చిదిద్దుదాం

- కార్పొరేటర్లందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపు
- 211.22 కోట్లతో రూపొందించిన అంచనాల బడ్జెట్ ఏకగ్రీవంగా తీర్మానం
- బడ్జెట్ సమావేశంలో ప్రజాప్రతినిధులను కోరిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని స్థానిక శాసన సభ్యులు ఎంఎస్. రాజ్‌ఠాకూర్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కౌన్సెల్ హాల్‌లో గురువారం నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులంతా సమష్టిగా, సమైక్యంగా నగరాభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు గాంచిన రామగుండం నగరంలో గత కొంత కాలంగా ఓపెన్ కాస్టులతో మూడపడిన పరిశ్రమలతో ఉద్యోగాలు దొరక్క జనాభా తగ్గుతోందని అన్నారు. ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ల ఏర్పాటు, జెన్‌కో ప్లాంట్ పునరుద్ధరణతోపాటు ఇంకా కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయించి, నగరానికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రామగుండం సమస్యలు అనేకం ప్రస్తావించానని అన్నారు. జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు, ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల సహకారంతో రామగుండం నగరానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి, సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల సిఎస్ఆర్ నిధులు కూడా గతంలో లాగా ఇతర ప్రాంతాలకు తరలి పోకుండా రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి వెచ్చించేలా చేస్తానని అన్నారు. అలాగే స్థానిక పరిశ్రమల ద్వారా ఒక మిలియన్ చెట్లు పెంచేలా చర్యలు తీసుకొని, కాలుష్యం తగ్గించే దిశగా కృషి చేస్తానని అన్నారు. నగర ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌ను సంపూర్ణంగా అభివృద్ధిచేసి, ప్రముఖ వాణిజ్య ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మొదటి విడతగా, డిఎంఎఫ్టి నిధులు రూ.10కోట్లు లక్ష్మి నగర్ అభివృద్ధికి కేటాయించడం జరిగిందని అన్నారు. మరో 29 కోట్లతో నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. టియుఎఫ్ఐడిసి రూ.100 కోట్లు, అమృత్ 250 కోట్లతో నగరంలో రోడ్లు, కాలువల నిర్మాణంతోపాటు గోదావరిలో మురుగునీరు చేరకుండా ఎస్‌టిపి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌లో పారిశుధ్య నిర్వహణకు మరిన్ని ఎక్కువ నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య పని వారికి అవసరమైన రక్షణ వస్తువులు, పని ముట్లు ఇవ్వాలనిఅన్నారు. రోడ్డులపై పశువులు తిరగకుండా అరికట్టాలని అన్నారు. నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దడంలో పరస్పర సహకారం అవసరమని రామగుండం నగర మేయర్ అన్నారు. స్థానిక శాసన సభ్యులు, జిల్లా మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిఎంఎఫ్టి, టియుఎఫ్ఐడిసి, అమృత్ నిధులతో డివిజన్‌లలో అభివృద్ధి పనులు పూర్తయితే రామగుండం రూపు రేఖలు మారిపోతాయని అన్నారు. నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ శాసన సభ్యులు, మేయర్ ఆలోచనలకు అనుగుణంగా, పాలక వర్గ సభ్యులు సహకారంతో బాధ్యతగా పని చేస్తామని అన్నారు. అభివృద్ధికి సంబంధించి అందరితో చర్చించి ముందుకు వెళ్తామని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 211 కోట్ల 22లక్షల 27వేలతోరూపొందించిన బడ్జెట్‌కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అంఛనా వ్యయంతో 196 కోట్ల 42లక్షల 41వేల రూపాయలు కాగా, మిగులు రూ.14 కోట్ల 79లక్షల 86వేల రూపాయలుగా ప్రతిపాదించారు. ఈసమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతోపాటు డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సెక్రటరీ రాజు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారం2కై మంత్రిని కలిసిన ఎంపిటిసి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీలు గురువారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర సచివాలయంలో కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అడవి శ్రీరాంపూర్ గ్రామానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించేందుకు కెనాల్ మరమత్తులను చేపట్టి కొత్త మాటు ద్వారా గ్రామంలోని అన్ని చెరువులకు నీళ్ల అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అడవి శ్రీరాంపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని, వాటిని కూల్చివేసి, నూతన పాఠశాల గదులను ఏర్పాటు చేసి, అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవన నిర్మించడానికి నిధులు మంజూరుల చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపిటిసి దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ గీతారాణి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి రాణించాలి

- మండల పరిషత్ కో ఆప్షన్ కమలాకర్

**చందుర్తి, ప్రభాతవార్త.**

పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు చందుర్తి కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ తన సొంత డబ్బులతో పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను సమకూర్చారు. వీటిని సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌తో కలిసి గురువారం విద్యార్థు లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు



ప్రతిష్టలు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అబ్రహం, వార్డు సభ్యులు సంటి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న జడ్పీటిసి దంపతులు



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మలను గురువారం జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్ దంపతులు దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. మండల ప్రజలను చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. వారి వెంట ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, పోతారం మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, బియ్యాని వినయ్ కుమార్, బియ్యాని రాజయ్య తదితరులున్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేవ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

- భారీగా తరలి వచ్చిన భక్త జన సందోహం

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పద్మావతి గోదా దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. చందుర్తి మండలం మూడపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ప్రతి సంవత్సరం ఆలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆల యంలో హోమం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ జెపి రావు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మూడపల్లి వెంకటేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే కావాలని మొక్కులు కోవడం జరుగుతుందని, స్వామివారి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా అవకాశం వచ్చిందని అన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు లక్ష్మీనారాయణ దేవవ్వ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుల్కం మోహన్, నాయకులు చిలుక అంజిబాబు, జువ్వాడి అనిల్ రావు, చింతపంటి రామస్వామి, సంటి దాసు, వట్టిమల్ల రవి, బాణాల రవీందర్ రెడ్డి, లచ్చయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి తదితరులున్నారు.

# త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని డీఎల్పీఓ విన్నపం

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఈ నెల 15వ తారీఖున గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని గ్రామస్థులు గ్రామ ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోకపోవడం వెంటనే పంచాయతీ ప్రత్యేక అధికారి వాటర్ ప్లాంట్ మరమ్మత్తు చేపించాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించినారు. కానీ గ్రామ కార్యదర్శి ఎ పున్నమయ్య కావాలని ఇన్ని రోజులు నిర్లక్ష్యం చేసి కాలయాపన చేశారు. ఈ విషయమై పంచాయితీ కార్యదర్శిని పలుమార్లు స్వయంగా కలిసి వాటర్ ప్లాంట్‌ను ఇకనైనా మరమ్మత్తు చేపించగలరని ప్రజలకు త్రాగునీరు విషయంలో ఇబ్బంది పెట్టవద్దని కోరడం జరిగింది. అయినా తను పెడచవిన పెట్టడంతో చేసేదేమీ లేక నిన్న అనగా 21.02.2024 రోజున మన జిల్లా అదనపు కలెక్టర్ సంస్థలుకి గ్రామస్థులు ఫిర్యాదు అందించిన వెంటనే వారు వెంటనే సంబంధిత అధకారికి ఫోన్ ఏసి పెద్దాపూర్ వెళ్లి విచారణ చేపట్టవలసిందిగా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలంలో పెద్దపల్లి డిఎల్‌పిఓ వేణుగోపాల్ విచారణ చేపట్టి వాటర్ ప్లాంట్ చెడిపోయినది వాస్తవమేనని వాటర్ ప్లాంట్ ను 24 గంటల్లో మరమత్తు చేపించి ప్రజలకు త్రాగునీరు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేగాక గ్రామంలో గతంలో నిర్మించిన మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వాలని,కొత్తగా నిర్మించుకునే వాటిని



మంజూరు ఇప్పించాలని ఆదేశించారు.అలాగే గ్రామంలో ఉన్న బోరింగులు అన్ని మరమ్మత్తు చేపించాలని ఆదేశించారు. వారి వెంట ఎంపీఓ కిరణ్,పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య,గ్రామ సభ్యులు సిపెల్లి గోపాలకృష్ణ,ఆశాడపు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలకు మొక్కుల్ని చెల్లించుకున్న ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు లాలపల్లి శివారులోని పెండ్లి పోరుగుట్ట వద్ద వెలిసిన సమ్మక్క సారలమ్మ లను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సందర్శించి మొక్కుల్ని చెల్లించుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిస్తే విజయరమణారావు ఎత్తు బంగారం ఇస్తానని ధూళికట్ట మాజీ సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్‌లు మొక్కుకొని గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమాణారావు ఎత్తు బంగారాన్ని దేవతలకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే చింతకకుంట మాట్లాడుతూ సమ్మక్క సాలమ్మల అనుగ్రహముతో నియోజకవర్గ ప్రజలు పాడి



పంటలు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ప్రజల కోరిక మేరకు వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర వరకు గద్దెల ప్రాంతంలో ఫ్లోరింగ్ చేసి జాతరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట విశాఖ ఇండస్ట్రీస్ ఎండి గడ్డం వంశీ సమ్మక్క సాలమ్మలను దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,మాజీ సర్పంచులు వెంకటేశ్వర రావు, కొండ తిరుపతి,పర్శారాములు గౌడ్,మాజీ ఉపసర్పంచి కోరుకంటి వెంకటేశ్వ రరావు, నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, తిరుమల రెడ్డి, ఏలేటి వెంకట్‌రెడ్డి,అమ్ముల రమేష్, ప్రకాష్‌రావు, అన్నయ్యగౌడ్, చిలుక సతీష్,కమిటీ సభ్యులు స్వామి,కుమారస్వామి,బూర్ల సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దెకు చేరిన సమ్మక్క మొక్కుల్ని చెల్లించుకుంటున్న భక్తులు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
తెలంగాణలో అతిపెద్ద జాతర సమ్మక్క సారలమ్మలు బుధ,గురువారాలలో గద్దెలకు చేరుకున్నారు. కోయ పూజారుల మంత్రాల మధ్య కుంకుమ భరణి రూపంలో కంక వనము నుండి బయలుదేరి ఎలిగేడు,లాలపల్లి శివారులోని పెల్లి పోరుగుట్ట వద్ద గద్దెకు చేరుకున్నారు. కోరిన కోరికలు తీర్చే దేవతలుగా వీరున్న సమ్మక్క సారలమ్మలను ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్స య్యలు సమ్మక్క సారలమ్మ దర్శించుకుని చెల్లించుకున్నారు. ఎలిగేడు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి,అమ్ముల కుమారస్వామి,బూర్ల సత్యనారాయణ, నాయకులు మాజీ ఉపసర్పంచి కే.వెంకటేశ్వ రరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వం రెడ్డి,రంగు శ్రీనివాస్,అమ్ముల రమేష్, తిరుమల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పుల్లారావు, భూమేష్, మనోహర్‌రావు, వెంకటేశ్వరరావు,సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపిడివోకు సన్మానం



**పెగడపల్లి - ప్రభాతవార్త :**
పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పుల్లయ్య రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై ఇల్లందకుంట వెళ్తున్న సందర్బంగా గురువారం కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, సూపర్‌డెంట్ చక్రధర్, పీఆర్ ఎఈ షంషీర్ ఆలీ, ఎంపిటిసీ సభ్యులు మందపెల్లి అంజయ్య, కొత్తపెల్లి రవీంధర్, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీనివాస్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎంపిడివో

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ ఎంపిడివోగా నూతనంగా భాద్యతలు చేపట్టిన నీర్ల రమాదేవి జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్బంగా పల్లెల అభివృద్ధికి పారిశుద్యానికి వేసవిలో తాగునీటి సమస్యల లేకుండా చూడాలని అన్నారు ఎమ్మెల్యే.



# చొప్పదండి వార్త



## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం తేలుకుంట,చీమలపేట గ్రామాలలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని అమ్మవారులని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు,బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ రైతులు పాడిపంటలతో,సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,ఎలిగేడు మండల అధ్యక్షులు రమణారావు,బిజేపి సీనియర్ కార్యకర్తలు రాయమల్లు,అభిలాష,రమేష్,తిరుపతి,సమ్మక్క సారాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు చొప్పరి శేఖర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నేత



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికయిన అజ్మతుల్లా హుస్సేనీని గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన ప్రముఖ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మైనార్టీ నాయకులు యాసిన్ హుస్సేన్, నసీర్ హుస్సేన్, సయ్యద్ హాస్మి, మహ్మద్ మకుసూద్, నజుమొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ద్వారా విద్యార్థుల ఎంపిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 15 మంది విద్యార్థులు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి గురువారం తెలిపారు. బి జెడ్ ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు వెల్లడించారు. జాబ్ మేళాలో 40 మంది నిరుద్యోగ విద్యార్థులు హాజరుకాగా, అందులో 12 మంది టెలికాలర్స్‌గా, ముగ్గురు హెచ్‌ఆర్ సెకండ్ రౌండ్‌కి ఎంపికయినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మరియు నిరుద్యోగులు ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ఎంకయిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసులతో పాటు అధ్యాపక బృందం ఎంపికయిన విద్యార్థులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా...!

-అధికారుల కనుసన్నల్లోనే రవాణా

-లూటీ అవుతున్న వరద కాలువ కట్ట

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న వరద కాలువ కట్ట వెంట ఉన్న మట్టి ఎలాంటి అనుమతులు లేకున్నా అధికారుల కనుసన్నల్లోనే రాత్రి వేళల్లో వ్యాపారస్తులు జోరుగా పట్టణాలకు తరలిస్తూ...ట్రాక్టర్ ట్రిప్పుకు సుమారు రూ.2000 వరకు సొమ్ము చేసుకుంటున్నారాని ఆరోపణలు వెలువడు తున్నాయి. అక్రమ వ్యాపారస్థులు రాత్రి పగలు తేడా లేకుండా దళారులు, కాంట్రాక్టరులు ప్రభుత్వ భూమలు, వరద కాలువ నుండి మట్టిని జెసిబిలతో తవ్వుతూ యథేచ్ఛగా ట్రాక్టర్లలో తరలిస్తూ ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారు. అక్రమ మట్టికి అడ్డుకట్ట వేయాల్సిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మామూళ్ళ ముసుగులో కన్నెత్తి చూడటం లేదని ప్రజల నుండ విమర్శలు వెలువడుతున్నాయి. మెట్‌పల్లి మండలంలోని విట్టంపేట, రాజేశ్వర్‌రావు పేట గ్రామ శివారులోని వరద కాలువ వెంటా ఉన్న మట్టిని జెసిబి సాయంతో తవ్వి రాత్రుల్లో సుమారు 30 ట్రాక్టర్లతో రోజు 300



ట్రిప్పులను సరఫరా చేస్తున్నారాని ప్రజలు ఆరోపిస్తున్నారు.కాగా వరద కాలువ మట్టిని అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలిస్తూ మట్టిని వెల్లుల్ల గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఓ రియల్ వ్యాపారస్తునికి సంబంధించిన వ్యవసాయ భూమికి తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులకు సమాచారం తెలిపిన పట్టించుకోవడం లేదని, అక్రమ మట్టిని ఆరికట్టే అధికారి రియల్ వ్యాపారస్థుడితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయా గ్రామస్థులు ఆరో పిస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న మట్టి వ్యాపారంపై చర్యలు తీసుకుని వరద కాలువ కట్టను కట్టించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కించపరిచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారిపై తగు కేసులు పెట్టె వరకు పోరాడుతామని బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న కోరుట్ల మున్సిపల్‌లో విలీన గ్రామమైన ఎకీన్‌పూర్‌లో వాట్సాప్ గ్రూప్ 2020లో సింగిల్ విండో కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న సీఈఓ మహమ్మద్ తాజుద్దీన్ బాబ హిందూ సంప్రదాయాలను, హిందువుల పెళ్లికి సంబంధించిన ప్రీ వెడ్డింగ్ షూట్, పెళ్లి, సత్య నారాయణ స్వామి వ్రతాలు తీవ్రంగా అనుమానిస్తూ వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడని, అట్టి మెసేజ్ పెట్టిన తాజుద్దీన్‌పై ఈనెల 19న బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ ఫిర్యాదు చేయగా, ఆ వ్యక్తిపై నామమాత్రపు కేసులు పెటా ట్టరన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతిసే విధంగా వ్యవహరించిన తాజుద్దీన్‌తో పాటూ గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేయాలని, లేని పక్షంలో బీజేపీ, హిందూ సంఘాలతో కలిసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, కిసాన్ మోర్చా పట్టణాధ్యక్షుడు ఎల్లాల నారాయణరెడ్డి, నాయకులు ధనుంజయ్, సాగర్, నవీన్, సంతోష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులతో పాటు చీరలే'మాయో'

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలో ఉన్నప్పుడు ఎలక్షన్లకు ముందు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ప్రతి మహిళకు చీరెను మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు లబ్ధిదారులకు అందించేవారు. కాగా గురువారం మండలంలో పంపిణీ చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను యువ ఎమ్మెల్యే కల్వకుంట్ల డా.సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. కానీ చెక్కులతో పాటు చీరలేమాయో అనే ప్రశ్న ప్రజల్లో నెలకొందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఎలక్షన్‌కు ముందు ప్రస్తుత ఎమ్మెల్యేకు ఏ అధికారం లేకున్నా తన తండ్రి ఎమ్మెల్యే కావడంతో అయన ఆదికారాన్ని అడ్డుపెట్టుకుని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు ఆడపడుచులకు పట్టుచీరలు అందజేసి తాను ఎన్నికల బరిలో ఉంటున్నారాని చెప్పకనే చెబుతూ ప్రచారం చేసుకున్నారు. అప్పుడు చీరలు అందించి మరి ఇప్పుడు ఎందుకు చీరలు పంచడం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు గోధూర్, వర్షకొండ, ఎర్దండి, కోజన్‌కొత్తూర్, వేములకుర్తి గ్రామాలలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మూలరాంపూర్ గ్రామ శివారులో గోదావరి నదిపై నిర్మించిన సదర్‌మాట్ డ్యామ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల ద్వారా పేదింటి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేయడంలో తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కంఠం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, నాయకులు జగన్‌రావు, సంఘం సాగర్, మామిడి సురేష్‌రెడ్డి, దొంతుల తుకారాం, సున్నం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిపించాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



శ్రీవాసవీ కళ్యాణ భవనంలో ఈ నెల 25 ఆదివారం జరిగే కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా త మ విధివిధానాలను ప్రకటించాలని కోరుతూ ఆర్యవైశ్య ఎన్నికల అధికారికి అవోపా పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని తెలుపాలని, ఎన్నికల్లో పాల్గొనే 60సంవత్సరాల పైబడిన వారికి, వృద్ధులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఓటు వినియోగించుకునేటప్పుడు ప్రత్యేక సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధి కారులు కోటగిరి మహేష్, బొద్దుకూరి శ్రీమన్నారాయణ, నీలి సంతోష్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన కారు బోల్తా పడ్డ ప్రమాదంలో ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు గాయాలవ్వగా సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.


# తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లో చిలివేరి రాజమల్లయ్య అనే గీతా కార్మికుడు గురువారం తాటిచెట్టు పై నుండి పడగా కాలు విరిగి గాయాలయ్యాయి. ఆత్మనగర్‌కు చెందిన రాజమల్లయ్య కల్లు గీసేందుకు ఆత్మకూర్‌లో తాటిచెట్టులో ఎక్కగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. ప్రమాదంలో కుడికాలు విరగగా...చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు.

# దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని బర్దిపూర్ గ్రామంలో యాదవ సంఘం సభ్యులతో కలిసి సొంతి మోహన్ యోగి గురువారం శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. యాదవ సంఘం సభ్యులు ముందుకువచ్చి శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు ముత్యాల పెద్ద మల్లేష్, ముత్యాల నారాయణ, ముత్యాల మల్లేష్, ముత్యాల ముత్తెం, ముత్యాల రామ్‌లక్ష్మణ్, ముత్యాల దేవన్న, ముత్యాల మహేష్, తొగిరి రాజేందర్, తొగిరి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి మార్కులతో విద్యార్థులు భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డీఒ ఎస్.శ్రీనివాస్‌పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఒ మాట్లాడుతూ విద్యార్థులు మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయ బృందానికి మంచి పేరు తీసుకరావాలని తెలంగాణ రాష్ట్రంలో, అలాగే జిల్లాలో మంచి మార్కులతో టాపర్‌గా నిలబడాలని సూచించారు. మీ భవిష్యత్ అని చదువుకుంటే మీకు మంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానంలో ఉంటారాని తెలిపారు. అలాగే ప్రభుత్వ కళాశాల అయిన మధ్యాహ్న భోజనం సొంత ఖర్చులతో ఉపాధ్యాయ బృందం ఇన్ని రోజులు చేపట్టడం సంతోషకరమని ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** ఇటీవల మెట్‌పల్లి డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన ఉమా మహేశ్వర్‌రావు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను, పరిసరాలను పరిశీలించి సిబ్బంది తగు సూచనలు తెలిపారు. ఆయన వెంట మెట్‌పల్లి సిఐ కె.లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.



# అబద్ధాలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది : ఎంపీ అరవింద్





## చేతగాని ప్రభుత్వాలతో రైతులకు కష్టాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరికీ అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిందని, చేతగానీ ప్రభుత్వాలతో రైతులు కష్టాల పాలౌతున్నారని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అన్నారు. పట్టణంలోని పద్మశాలీ కళ్యాణ భవనంలో కోరుట్ల నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముందుగా శ్రీశివమార్క ఒడేయ కోటినవదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పాలన రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేసినపుడు పసుపు తీసుకువస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాటకు అనుగుణంగా ప్రధాని మోదీచే పసుపు బోర్డు ప్రకటించి, తీసుకువచ్చామన్నారు. పసుపు పంటకు రూ. 14వేల మద్దతు ధర వస్తుందని, రాబోయే రోజుల్లో ఇంకా పెరిగే అవకాశాలున్నాయన్నారు. ఈ ప్రాంత చెరుకు, పసుపు, వరి, మొక్కజొన్న రైతులను బీజేపీ ప్రభుత్వమే ఆదుకుంటుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిలువగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 6గ్యారెంటీలను ప్రవేశపెడుతామని ప్రజలను నమ్మించి, ఇచ్చిన హామీల అమల్లో జాప్యం చేస్తుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పిస్తున్నామని చెబుతున్నారని, మహిళలకు బస్సులు అందుబాటులో లేక వారి ప్రయాణం నరకంగా మారిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెబుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక నెరవేర్చాలన్నారు. ఎన్నికల ముందు రైతుబంధు డబ్బులు వేసేందుకు సిద్ధం చేస్తే అట్టి డబ్బును కాంగ్రెస్ ప్రభుత్వ కాజేసిందని విమర్శించారు. గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ఇచ్చి హామీలు సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పకుండా గల్ఫ్ కార్మికులు, మహిళలు, యువత, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయాలని హితవు కలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రూ. 19వేల కోట్ల ముద్ర లోన్స్ ఇవ్వడం జరిగిందని, 60వేల హెక్టార్లకు పంట సాగు పెరిగిందన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం 370నుండి 4వందల సీట్ల వరకు గెలుచుకుంటుందని, బీజేపీ ఎంపీ అభ్యర్థులు గెలిచేందుకు బూత్‌లెవల్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, పార్లమెంట్ ప్రభావి వెంకటరమణి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి యాదగిరిబాబు, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమయ్య, కోకన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శులు పీసరి నర్సయ్య, ఎర్ర లక్ష్మీ, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు మనె న్న గంగాధర్, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు కొక్కు గంగాదర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మీనాసుఖేందర్, మాడవేని నరేష్, పెండెం గణేష్, నాయకులు రుద్ర శ్రీనివాస్, తిరుమలవాసు, లక్ష్మీనారాయణ, రంజిత్, జగదీశ్వర్, సోరుపాక రమేష్, నవీన్, నీలి గాయత్రిలతో పాటూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం భక్తులతో కిటికిటలాడుతున్న మంథని బస్టాండ్





## – అన్నదాన సేవలో ఆర్యవైశ్యులు

**మంథని - ప్రభాతవార్త**

మేడారం జాతరకు తరలివెళ్లే భక్తులతో మంథని బస్టాండ్ కిటకిటలాడుతుంది. డివిజన్ కేంద్రమైన మంథని బస్టాండ్‌లో మంగళ,బుధ, గురు వారాల్లో వేల సంఖ్యలోభక్తులు మేడారం జాతరకు తరలివెళ్లారు. బస్టాండ్‌లో వేచి ఉండే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. డిఎం రాజశేఖర్, స్థానిక కంట్రోలర్ కెకె రెడ్డి బస్టాండ్‌లో భక్తుల కోసం ఏలాంటి లోటుపాట్లు జరుగకుండా వారికి చలువపందిళ్లు, టెంట్లు,మంచినీటి సౌకర్యం కల్పించారు. బస్టాండ్‌లో భక్తులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా బస్సులను ఎప్పటికప్పుడు జాతరకు నడిపిస్తున్నారు. అదేవిధంగా మంథని నుండి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు మంథని ఆర్యవైశ్యసంఘం పక్షాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మేడారం జాతరకు వెళ్లే భక్తులతో పాటు ఆర్టీసీ సిబ్బంది కూడ అన్నదానంలో పాల్గొంటున్నారు. మంథని బస్టాండ్ నుండి జాతర కోసం వచ్చి ఆర్టీసీ బస్సుల సిబ్బంది, స్థానిక సిబ్బంది,మెకానిక్‌లు, ఆర్టీసీ అధికారులు దాదాపు 700మంది వరకు జాతర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రస్తుతం మంథనికి వివిధ డిపోల నుండి వచ్చిన ఆర్టీసీ బస్సుల్లో భక్తులను క్షేమంగా మేడారం జాతరకు తరలిస్తున్నామని మరో 20 బస్సులు అదనంగా అధికారులు పంపిస్తే వాటిని భక్తుల రద్దీ తగ్గిపోవటంతో వాపస్ పంపించామని డిఎం తెలిపారు. వేలాది భక్తులను క్షేమంగా మేడారం జాతరకు తరలించటంతో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పడుతున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

# లే అవుట్లు లేని ప్లాట్లను విక్రయించవద్దు..

## మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే అవుట్ లేని ప్లాట్లను విక్రయించవద్దని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ఆబాది జమ్మికుంటలోని సర్వే నెంబర్లు 1163, 1164 లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే అవుట్ చేయకుండా ప్లాట్లు చేసిన వెంచర్లలోని హద్దురాళ్ళను జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే అవుట్లు చేయకుండా విక్రయిస్తున్న ప్లాట్లను ఎవ్వరు కొనకూడదని ఆయన తెలిపారు. లే అవుట్లు లేని ప్లాట్లను కొన్నట్లయితే భవిష్యత్తులో ఇండ్ల నిర్మాణాలు చేపట్టే సమయంలో నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని ఆయన తెలిపారు. అలాగే ఎలాంటి మౌళిక వసతులు కల్పించబడవని ఆయన సూచించారు. భూమి యజమానులు మున్సిపల్ అధికారులను సంప్రదించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి అనుమతులు పొందిన తర్వాత ప్లాట్లను విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని సిడిపివోపై విచారణ జరిపిన పీడీ

**మంథని - ప్రభాతవార్త**



మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో పద్మశ్రీ పైన వచ్చిన పలు ఫిర్యాదులపైన గురువారం జిల్లా పీడీ రౌఫ్ ఖాన్ విచారణ జరిపారు. ఇద్దరు సూపర్‌వైజర్లు ఇచ్చిన ఫిర్యాదుపైన ఆయన విచారణ చేపట్టారు. ప్రాజెక్టులో పనిచేస్తున్న స్వరూప అనే సూపర్‌వైజర్ విదులకు హాజరు కాకున్నను జీతం చెల్లించారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా పీడీ విచారణలో ఫిర్యాదు చేసిన సూపర్‌వైజర్లు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వటానికి అంగీకరించలేదని పీడీ తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 6 నుండి మార్చి 4వరకు సిడిపివో సెలవులో ఉండగా ఇంచార్జీ భాద్యతలు రజితకు అప్పగించినను సిడిపివో వాహనం అప్పగించలేదని విచారణలో తేలింది. కాగా విచారణ అధికారి మాట్లాడుతూ విచారణలో తమ దృష్టికి వచ్చినవి కలెక్టర్‌కు నివేదిస్తామని ఆయన తెలిపారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలలో వివేకానందా విద్యార్థుల ప్రతిభ

**గంగాధర,ప్రభాతవార్త.**



కరీంనగర్‌లోని లయోల ఇనిష్టూది ట్యూట్ లో52వ హ్యాండ్బాల్ ఉమెన్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జట్టు తరుపు గంగాధర వివేకానందకు చెందిన విద్యార్థినిలు పాల్గొనట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మారెడ్డి తెలిదిపారు. ఇట్టి పోటీలలో కరీంనగర్ జట్టు తృతీయ స్థానంలో బ్రౌంజ్ పతకం సాదించించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల కృషి అభినందనీయమని అన్నారు.మంచి ప్రతిభను కనపరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఇచ్చిన విద్యార్థులను విద్యార్థినిలను ప్రిన్సిపాల్స్ అనంతరెడ్డి, ఉషారాణి, నర్సింగారావు, పిఇటి శివాజిలు అభినందించారు.

# వీణవంకలో పోలీస్ బందోబస్తు నడుమ గద్దెకు సమ్మక్క..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కోయ పూజారులు గ్రామ పొలిమేర్లలో కంకపోదల నుండి సమ్మక్కను పూజించి స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామం కావడంతో చిలుకల గట్టు నుండి ఊరేగింపు డప్పుచప్పుళ్ళు నృత్యాలతో బయలు దేరాడు. ఈ జాతర ధర్మకర్త యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డిలకు గతంలో నుండి విభేదాలు ఉన్నాయి. ఉదయనందన్ రెడ్డి సమ్మక్క ఊరేగింపు బయలు దేరాడానికి తన అనుచర బలగంతో రావడంతో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ రవి, హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్, ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో 30 మంది డిస్ట్రిక్స్ గార్డ్‌ల భద్రత నడుము సమ్మక్క గద్దెపై కొలువు తీరింది. దీంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాడి ఉదయనందన్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లిలో కోయ పూజారుల మంత్రోచ్ఛరణలతో డప్పుచప్పుళ్ళ, నృత్యాలతో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కమిటి చైర్మన్ గడ్డం కుమార్, పోతిరెడ్డిపల్లి కమిటి చైర్మన్ లు పరిపాటి వేణుగోపాల్ రెడ్డి, పరిపాటి పవన్ రెడ్డి, కోర్కల్ లో కర్ర వినయ్ రెడ్డి, మర్రి స్వామిలు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ పూరిగుడిసె బాధితులను ఆదుకోండి

**- బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన బీజేపీ**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30 పూరి గుడిసెల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్‌కు కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ దుబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదానికి గురైన పూరి గుడిసెల బాధితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు తగిన సహాయం చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను ఇతర సామాగ్రిని అందించడమే కాకుండా, ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని తెలిపారు.



గుడిసెలు దగ్ధమై నిలువ నీడ లేక ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అగ్ని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గెలిచే పరిస్థితి లేదు

**- బీఆర్ఎస్ నాయకుడు హరిప్రసాద్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ మీద, కాంగ్రెస్ నేతలు అనవసరమైనటువంటి అసత్యపు వ్యాఖ్యలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ నేతలు చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. గురువారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చెసింది బోయినపల్లి వినోద్ కుమార్ అని తెలిపారు. పార్లమెంట్ వేదికగా కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వాన్ని గొంతెత్తి నినదించి కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చారని గురు చేశారు. వినోద్ కుమార్‌పై ఒక్క అవినీతి మరకలేదన్నారు. వామపక్ష భావజాలాన్ని తునికి పుచ్చుకున్న వినోద్ కుమార్ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో మాజీ సీఎం కేసీఆర్‌తో నాడు భుజం కలిపి, అడుగులు అడిగేసి ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తులలో వినోద్ కుమార్ చిరస్థాయిలో చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు. కాంగ్రెస్ పార్టీకి నేటికి ఎంపీ అభ్యర్ధి ఎవరో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు ఇప్పుడే తేల్చాలని సవాలు విసిరారు. వినోద్ కుమార్ పేరు మీరు తేసే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా అసత్య ఆరోపణలు చేసి ఒక మంచి ప్రజానాయకుని మీద బురదజల్లేటువంటి ప్రయత్నం చేస్తే సూర్యుని మీద ఉమ్మేసినట్టేన్నారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కి భాష



రాదని ఆయన పార్లమెంట్‌లో మాట్లాడితే పక్కన ఉన్న ఎంపీకి అర్థం కాదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి చేసిన అభివృద్ధి శూన్యమని, జాతీయ రహదారితో పాటు ఎల్కతుర్తి నుండి రామయంపేట్ వరకు వరంగల్ నుండి ఆర్మూర్ వరకు రెండు జాతీయ రహదారులను మంజూరు చేయించిన ఘనత కరీంనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయించిన ఘనత వినోద్ కుమార్‌కే దక్కుతుందన్నారు. ఇక్కడ ఈ రెండు పార్టీలకు ఓటమి ఖాయమని, అందుకే జీర్ణించుకోలేక వినోద్ కుమార్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. వారి ఇలాంటి అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ బీజేపీ నాయకుల భరతం పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కలర్ సత్తన్న గౌడ్, కెమసారం తిరుపతి, పున్నం అనిల్ గౌడ్, తులా భాస్కరరావు, పూదరి రాజేశ్వరి గౌడ్, నార్ల అశోక్, శ్రీరాముల రమేష్ మున్న, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏఎల్ఎంటిఎస్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం సిబ్బంది ఎక్కడా ఏ తప్పు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పోల్ చిట్టీలు పంపిణీ చేయడం నుంచి పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తప్పకుండా పాటించాలని తెలిపారు. పలువురు అధికారులు పోలింగ్ సందర్భంలో తీసుకురావాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో కే.మహేశ్వర్, డిఆర్డిఓ శ్రీధర్, తిమ్మాపూర్ తహసిల్దార్ కనకయ్య, కలెక్టరేట్ ఈ సూపరిండెంట్ మాధవి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్...** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు



చేపట్టాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనికి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఆయా శాఖల్లో యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిఆర్‌డిఓ శ్రీధర్, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, ఆర్డిఓ కే.మహేశ్వర్, శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గ నియామకం కాగా, ఆది శ్రీనివాస్‌ను చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములు గురువారం పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ రాములు మాట్లాడుతూ ప్రజల కష్ట సుఖాల్లో అనునిత్యం ఉంటూ భగవంతుని ఆశీస్సులతో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఆది శ్రీనివాస్ గెలుపు కోసం దుబాయ్‌లో కూడా ఇక్కడి కుటుంబ సభ్యుల ఓట్లు వేయించడం జరిగిందని అన్నారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రాములు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నారాయణ జూనియర్ కళాశాలలో వైభవంగా సరస్వతి పూజ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గురువారం నారాయణ జూనియర్ కళాశాల కరీంనగర్ బ్రాంచ్‌లో సరస్వతి పూజ కార్యక్రమం ఏజీఎం ఎస్.తిరుపతి, ప్రిన్సిపాల్ సీతారామరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.






## పారమిత విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను వివో ఇగ్నైట్ టెక్నాలజీ, ఇన్నోవేషణ్ అవార్డు 2023ను అందుకుంది. ఎన్‌సిఈఆర్‌టి-సిఐఈటీ, ఐ-హాబ్ దివ్యసంపర్క్ ఇన్నోవేషన్ సెంటర్, ఐఐటి రూర్కీ, ఉత్తరాఖండ్‌ల సహకారంతో ఈనెల 10వ తేదీన న్యూఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో జరిగిన వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండన ఫినాలేలో శుభశ్రీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ నమిత గుప్తా సీనియర్ సైంటిస్ట్(సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, భారత ప్రభుత్వం) చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంది. ఈ అవార్డులో భాగంగా ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.5వేల నగదు బహుమతిని అందుకుందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి, అదనపు పాలనాధికారి లక్ష్మీకిరణ్; జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు శుభశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. ఈ పరికరం సన్నకారు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలాంటి పరికరాలను మరిన్ని తయారు చేసి తమకు విక్రయిస్తే మేము మహిళా రైతులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో గురువారం జాతరను తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ సమ్మక్క సారక్క మహోత్సవానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై వేడుకలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు సమ్మక్క సారక్క చిత్రపటానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద జాతరగా సమ్మక్క సారక్క జారత ఖ్యాతి పొందిందని, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని తెలిపారు. విద్యార్థులను సమ్మక్క-సారక్క వృత్తాంతాన్ని ఆకర్షనీయ పద్ధతిలో సాంప్రదాయంగా, తెలంగాణ ఆడబిడ్డలుగా వారి ఆశీస్సులు ఏకపూర్వగా ఉండడానికి స్పదల పెంపుదలకై ఆయురారోగ్యాలతో పరిరక్షణకై గోవిందరాజులు, పడిగిద్ద రాజు అవలంబించే విధానాలను తెలియజేయడానికై కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. కోయ దొర వేశంలో విచ్చేసిన విద్యార్థి విభజించిన సమ్మక్క సారక్క మహోత్సవం ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. సుమారు 300 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తులలో విచ్చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

- వివాహ రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అవగాహన కల్పించాలి
- పేరెంట్స్ మెయింటెనెన్స్ చట్టంపై విస్తృత ప్రచారం చేయండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - కరీంనగర్‌లోని సఖి కేంద్రం సందర్శన




**కరీంనగర్, ప్రభాతవార్త:** ఆపద సమయంలో సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు సిబ్బంది న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీలో ఉన్న సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సఖి కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని గదులన్నింటిని పరిశీలించారు. సఖి కేంద్రానికి వస్తున్న కేసులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివాహాలు చేసుకున్న వారు రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వివాహ రిజిస్ట్రేషన్లు చేసుకోకపోతే, ఇబ్బందులు ఏర్పడినప్పుడు బాధితులకు సరైన న్యాయం అందదని తెలిపారు. అలాగే పేరెంట్స్ మెయింటెనెన్స్ చట్టంపై ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. తన పెద్ద కొడుకు ఇంట్లో నుంచి వెళ్లగొట్టారని సఖి కేంద్రానికి వచ్చిన శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన కాదాసి భాగ్య అనే వృద్ధురాలు కలెక్టర్‌కు విన్నవించింది. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సఖి కేంద్రానికి వచ్చే వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు భోజన వసతి కల్పించాలని, ఈ బాధ్యతను స్వశక్తి మహిళలకు అప్పగించాలని సూచించారు. సిబ్బంది బాధితుల పక్షాన నిలుస్తూ భరోసా కల్పించాలని చెప్పారు. అలాగే సఖి కేంద్రంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. గృహహింసతో పాటు పలు చట్టాలపై అవగాహన కల్పించేందుకు చక్కగా పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- విస్తృతంగా అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, వయోజనులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా మెంటర్స్ అండ్ క్యాంపస్ అంబాసిడర్లకు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాలల్లో తోటి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని చెప్పారు. ఓటు హక్కు నమోదు, వినియోగంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులకు సభ్యత్వం తరపున సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ సర్టిఫికెట్లతో ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని, ఇది దురదృష్టకరమని తెలిపారు. ఓటింగ్ శాతం కూడా పెరిగేలా అధికారులు చూడాలని సూచించారు. యువతతోనే సమాజంలో మార్పు వస్తుందని, అన్ని అంశాల్లో ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత, వివిధ అంశాలపై పలు కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడారు. క్విజ్ పోటీలతోపాటు పలు అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీందర్, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, ఎన్‌వైకే కోఆర్డినేటర్ రాంబాబు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి
- ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** నిబంధనలు అతిక్రమించి ఎరువుల విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారిణి బి.వాణి హెచ్చరించారు. గురువారం జగిత్యాల అర్బన్ మండల కేంద్రంలో ఆగ్రోస్‌కె వివిధ దుకాణాలను తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారిణి వాణి అందులో భాగంగా విక్రయ కేంద్రాల యజమానులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుకాణాలలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాపీలను విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలని, విక్రయించే ఎరువులకు సంబంధించిన ఓ ఫామ్ లను తమ లైసెన్స్‌లో నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ధరల పట్టిక ప్రతి రైతుకు కనిపించే విధంగా అమర్చడంతో పాటు ప్రతి రోజు ఎరువుల నిల్వలను, రోజు వారి అమ్మకాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పి ధరలకు మించి ఎరువులను అమ్మరాదని, రైతులకు కొనుగోలు రశీదుని ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలని ఎరువుల అమ్మకాలను ఈ పాస్, బయోమెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలని వాణి దుకాణాదారులకు సూచించారు. ప్రతినెలలో క్రయ విక్రయాల వివరాలు జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి బి.వినీల, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూంల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

- కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్
- ఇల్లంతకుంటలో వినోద్ కుమార్‌ను కలిసిన లబ్ధిదారులు



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూం కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ కరీంనగర్ జడ్పీ చైర్మన్ తుల ఉమలను పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు గురువారం కలిసి వారి సమస్యలన వివరించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలింగాపూర్ గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు గ్రామసభ ద్వారా ఎంపిక చేసి ఇండ్లను కేటాయించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇండ్లలోకి వెళ్లిన తరువాత ప్రస్తుతం నీల్లు, విద్యుత్ సరఫరా లేకుండ ఇబ్బందులు కలిగేలా చేయడం సరికాదని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల్లో 90 శాతం నిరుపేద దళితులే ఉన్నారని వారికి విద్యుత్, నీటి సరఫరా లేకుండ ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారో అధికారులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడిగి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నీల్లు, విద్యుత్ సరఫరా విషయంలో అధికారులను అడిగితే ఎమ్మెల్యేను అడగండి అంటూ లబ్ధిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమేంటని ప్రశ్నించారు. రాజకీయాల్లో పదవులు రావడం, పోవడం సహజమని అర్హులైన పేదవారికి ఇండ్లు కేటాయిస్తే వారి సమస్యలు తీర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వినోద్ కుమార్ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నేడు వీణవంకలో సమ్మక్కను దర్శించుకోనున్న రవాణా శాఖ మంత్రి

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో సమ్మక్క సారలమ్మ లు మొక్కులు చెల్లించుకునేందుకు శుక్రవారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాహెబ్ హుస్సేన్ లు గురువారం వేర్వేరుగా తెలిపారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి యశోద ఆసుప త్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడి లక్ష్మణ్ అందుతున్న వైద్యం గురించి తెలుసుకుని మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా లక్ష్మణ్‌కుమార్ త్వరగా కొలుకొని తిరిగి ప్రజాజీవితంలోకి రావాలని ఆయన కోరారు.

## నేడు ఓడేడులో గ్రంథాలయ ప్రారంభోత్సవం

- కలెక్టర్, అదనపు కలెక్టర్ రాక

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ రానున్నట్లు అధికారులు తెలిపారు. పాఠకులు, పోటీ పరీక్షలకు పాల్గొనే యువతీ, యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని మండల పరిషత్ అధికారులు కోరారు.

## మౌలానా అబుల్‌కలాంకు మంత్రి పొన్నం ఘననివాళి



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గురువారం స్వాతంత్ర సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ ఇంఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, బొమ్మకల్ గ్రామంలోని ఫ్లై ఓవర్ వద్ద మౌలానా అబుల్ కలాం విగ్రహాన్ని ప్రతిష్టించి పూలమాల వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఉపసర్పంచ్, ఎంపీటీసీ బదురునిసా మహమ్మద్ పాషా, అయేషా వాజీద్ అలీ ఖాన్, మాజీ వార్డు సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అఫ్జల్ షరీఫ్, సర్వర ఖాన్, కాంగ్రెస్ నాయకులు, ఇమ్రాన్, మాజీ కరీంనగర్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు, కరీంనగర్ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షహానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింగల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

- అవిశ్వాసానికి అనుకూలంగా 10 మంది డైరెక్టర్లు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డిపై నేడు అవిశ్వాస తీర్మాణం కొనసాగనుంది. గత 20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కు, జిల్లా సింగల్ విండో అధికారికి చైర్మన్ రాజిరెడ్డిపై అవిశ్వాస తీర్మాణ నోటీసును అందజేశారు. ఈ మేరకు ఈ నెల 23న అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టేందుకు అధికారులు తేదీని ప్రకటించారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా, 9 మంది డైరెక్టర్లు తీర్మాణ నోటీసు అందించగా, నేడు మొత్తం 10 మంది డైరెక్టర్లు ఈ అవిశ్వాసానికి మద్దతు తెలిపేందుకు సిద్ధమయ్యారు. మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో డైరెక్టర్ల సమక్షంలో అధికారులు అవిశ్వాస తీర్మాణంపై సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు 10 మంది సింగల్ విండో డైరెక్టర్లు మద్దతు తెలుపుతుండటంతో ముత్తారం మండలంలో ఉత్కంఠ నెలకొంది.



## వనదేవతలను దర్శించుకున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈయన వెంట సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజంకర్ రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, జక్కుల నాగరాజు, కట్ట రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



పాలకుర్తి, ప్రభాత వార్త:

రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం వేమునూర్, ఈసాల తక్కలపల్లిలోని సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన రాక సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లను చేశారు. దేవతలను దర్శించుకున్న మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటి నాయకులు, ప్రజా ప్రతినిధులు హజరయ్యారు. జాతర కమిటి నాయకులు గాలిపల్లి శ్రీనివాస్, నెరువట్ల రాయపోచం, తుంగ నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, రాజ్ కుమారి, వేమునూర్ లో కూల లత సత్తయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బల్వంతపూర్ గోదాములపై కలెక్టర్ కు ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం బల్వంతపూర్ శివారులో గల ప్రైవేట్ గోదాముల వలన తాము ఇబ్బందుల పాలవుతున్నామని కాశీ నగర్ కు చెందిన పలువురు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గోదాంల నిర్వాహణ, పర్యవేక్షణ, శుభ్రత లోపించడం వలన రోజంతా లెక్కలేనన్ని లక్క పురుగులు తమ ఇళ్ళలోకి వస్తున్నాయని, దీని వలన తీవ్రమైన చర్మవ్యాధుల సమస్యలతో పాటు అసౌకర్యానికి గురవుతున్నామని వారు పేర్కొన్నారు. గోదాంకు వచ్చే లారీల వలన తాము నిత్యం వెళ్ళే రోడ్డు శిధిలమైపోయిందని, దీని వలన ఈ రోడ్డుపై నడక నరకంగా మారిందని, లక్కపురుగుల బెడద ఉన్నందున, గోదాములను తరలించాలని కాశీనగర్ ప్రాంతవాసులు కలెక్టర్ కు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నిర్మాణపు పనులు పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈఓ

గంభీరావుపేట, ప్రభాతవార్తన:

గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అదనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను జిల్లా పరిషత్ సీఈఓ ఉమారాణి, డిప్యూటీ సీఈఓ గీతలు గురువారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిని పరిశీలించి, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వాకబుచేశారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని నాగంపేట స్మశానవాటికను పరిశీలించారు. కోళ్లమద్ది గామంలో తాగునీటి సమస్యపై అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేందర్. ఎంపీఓ రాజశేఖర్, పంచాయతీ ప్రత్యేక కార్యదర్శి సాయి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హరిప్రియ పంచాయతీ కార్యదర్శి వినిల్‌లుతో పాటు ఆయా పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



## వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క - సారలమ్మ తల్లి



శంకరపట్నం, ప్రభాత వార్త:

వనం నుండి జనంలోకి గురువారం రాత్రి సమ్మక్క తల్లి గద్దెకు చేరింది. సమ్మక్క సారలమ్మ జారత అత్యంత అంగరంగ వైభవంగా లక్షలాది మంది భక్తజనం మధ్య జాతర నేడు జరగనుంది. శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం తో పాటు ఆముదాలపల్లి లోని గద్దెలకు వనదేవతలు చేరుకున్నారు. రెండో మేడారం గా చెప్పుకునే కేశవపట్నం, ఆముదాలపల్లి, గద్దపాక లో సమ్మక్క సారలమ్మ గద్దెకు చేరగా విశేష భక్తజనం హాజరై తల్లిబిడ్డలకు మొక్కులు భక్తులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను తహాశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు, ఎంపిడివో శ్రీవాణి, ఎంపిఓ ఖాజాబషిరోద్దిన్, నిర్వహణ కమిటి చైర్మన్ గుర్రం స్వామి, సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ ఈవో మారుతి రావు ల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

జడ్‌పిహెచ్ఎస్ నూకలమర్రి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బూర సదానందం ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్ధులకు డాక్టర్ బి. ప్రవీణ్ సైక్రియాటిస్ట్ పరీక్షలు అంటే భయం లేకుండా ఏ విధంగా రాయాలి అనే సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధంగా ఫెయిల్ అయినప్పుడు కూడా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. హెడ్ మాస్టర్ బూర సదానందం మాట్లాడుతూ... డాక్టర్ బి. ప్రవీణ్ పరీక్షల సమయంలో అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని కొనియాడారు. వాటిని తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, అశోక్, గణేష్, బికు నాయక్, యోగేందర్, అజయ్, నీరజ, పుష్పలత, భారతి ఫౌండేషన్ ఇంచార్జ్ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాలకుర్తి, ప్రభాత వార్త:

రాజీవ్ రహదారి కన్నాల టోల్ ప్లాజా దగ్గర గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగుండంకు చెందిన ఎంఏ ఖలీల్ (53) మృతి చెందాడు. బసంత్ నగర్ ఎస్ఐ ఆర్. స్వామి తెలిపిన వివరాల ప్రకారం.... ఖలీల్ తన టివిఎస్ జూపిటర్ పై ఎన్‌టిపిసి నుండి పెద్దపల్లి వైపు వెళ్తుండగా టిఎస్ 01 యుబి 3847 అనే లారీ జుపిటర్ ను ఢీకొట్టింది. దీంతో ఖలీల్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఎలాంటి హెచ్చరికలు లేకుండా పార్క్ చేసి ఉన్న ఎంహెచ్ 40 సిడి 3847 లారీని ఢీకొట్టాడు. దీంతో ఖలీల్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించాడు. ఖలీల్ సోదరుడు జలీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్ నగర్ పోలీసులు సదరు లారీ డ్రైవర్ల పైన కేసు నమోదు చేశారు.

## వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన ఎండి సత్తార్ కూతురు వివాహా వేడుకల్లో గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల పరిధిలోని ఊటూరు గ్రామంలో నాలుగు లక్షల నిధులతో ఓపెన్ జిమ్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతిరోజు గంటపాటు తప్పకుండా వ్యాయామం చేయాలని, ఆరోగ్యమైన జీవితానికి వ్యాయామం తప్పనిసరి అన్నారు. గ్రామంలోని పలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ గోపు మమతాశ్రీనివాసరెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, కనకం అశోక్, మర్రి ఓదెలు, తిరుపతి, గసగంటి సంపత్, కొండ్రా సురేష్, కోలా రమేష్, తాళ్లపల్లి సంపత్, సాయి, తలుపునూరి వీరేశం, మల్లేశం, పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు పాల్గొని సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల జడ్పిటిసి మంజూల శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మించిన కమాన్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు మంజూల లింగారెడ్డిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సమ్మక్క సారలమ్మల జాతర శుభాకాంక్షలు తెలిపారు. వనదేవతల చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులు అప్రజాస్వామికం

- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 20న సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్ట్ అంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాడని, ఈ నరాంతక దాడిని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరి తెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యానేరం కింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కాల్పుల సంఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సుల ప్రకారం రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికి కనీస మద్ధతు ధర, ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించాలని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను, మేధావులను కోరారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి రైతుల ద్వారా తగిన మూల్యాంకనం తప్పదని హెచ్చరించారు.

## సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో సంతు సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సంత్ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని అన్నారు. గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజనులు సంత్ సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. బ్రిటీష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తనవంతు పాత్ర పోషించారని అన్నారు. గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తని అన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని స్వీకరించి, వారి అడుగు జాడల్లో ముందుకు నడవాలని పేర్కొన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పెద్దూరుపల్లి గ్రామానికి చెందిన కాసాని మల్లేశం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.1,50.000వేల ఎల్‌ఓసీ పత్రాన్ని తన పీఏ శ్రీనివాసరెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.